జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 14 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 340 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:41 AM , సూర్యాస్తమయం : 06:26 PM. దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

**రోడ్డుప్రమాద బాధితుల కోసం పిఎం రావత్ పథకం ప్రారంభం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక

మిగతా1 2లో..

## శివరాత్రి 15 ఆదివారమే

**తేల్చిచెప్పిన పండితులు**

శ్రీశైలం,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి): పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందువులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది..

మిగతా 2లో..



# మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

## అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ పాగా

### 64 మున్సిపాలిటీలతో ముందంజ

- 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బీఆర్ఎస్
- 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు
- నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తాచాటిన సీపీఐ పార్టీ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి

హైదరాబాద్,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి): తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా

మిగతా 2లో..

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

**అధికార కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చిన బిఆర్ఎస్**

**అత్యధిక స్థానాలతో ముందున్న కాంగ్రెస్**

హైదరాబాద్,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు పక్రియ శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో ప్రధాన పోరు అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య నెలకొందని పలితాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది.

## కొత్తగూడెం కార్పోరేషన్‌లో కమ్యూనిస్టుల హవా

- అత్యధిక స్థానాలతో ముందంజలో సిపిఐ
- హంగ్ ఏర్పడడంతో క్యాంప్ రాజకీయాలు మొదలు
- సీపీఐకి ఓపెన్‌గా మద్దతు తెలిపిన కేటీఆర్

భద్రాద్రికొత్తగూడెం,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి): తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోగా, కొత్తగూడెం కార్పొరేషన్‌లో మాత్రం సీపీఐ

మిగతా 2లో..



## సీఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా

- సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్ హవా
- జనగామ మున్సిపాలిటీలోనూ తప్పని హంగ్
- నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు
- ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 4 గెలుపు
- ఇబ్రహింపట్నంలో ఎగిరిన గులాబీ జెండా
- 13 స్థానాలను చేజిక్కుంచుకున్న పార్టీ
- సుల్తానాబాద్‌లో ఎగిరిన కాంగ్రెస్ జెండా
- 15 స్థానాల్లో 12 గెలుచుకున్న హస్తం పార్టీ

హైదరాబాద్,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కొడంగల్, మద్దూర్, కోస్గి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. కొడంగల్‌లో 10 వార్డులు, మద్దూర్‌లో 9 వార్డులు, కోస్గిలో 8 వార్డులను కాంగ్రెస్ దక్కించుకుంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీలో వార్డులు -12 ఉండగా కాంగ్రెస్ - 10 బీఆర్ఎస్ - 1 ఎంఐఎం - 1గెల్చుకుంది. నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో వార్డులు - 16 ఉండగా కాంగ్రెస్ - 9,బీఆర్ఎస్ - 6,ఇండిపెండెంట్ - 1,స్థానం గెలుచుకున్నారు. కోస్గి మున్సిపాలిటీలో వార్డులు -16 ఉండగా కాంగ్రెస్ - 8 గెల్చుకుంది. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది.

మిగతా 2లో..

## మున్సిపోల్స్‌లో భారీ విజయం

- సీఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన
- ప్రజాభిమానమే విజయానికి కారణం
- అత్యధిక సీట్లు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా ఫలితాలపై సీఎం రేవంత్ స్పందన



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి): ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు

మిగతా 12లో..



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

- 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యం
- ప్రజల విశ్వాసానాకి ఈ ఫలితాలే నిదర్శనం
- గాంధీభవన్‌లో మీడియాతో భట్టి, జూపల్లి

హైదరాబాద్,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. ఓట్లు వేసి విజయం వైపు నడిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించి రాష్ట్ర ప్రజలు గెలిపించారన్నారు. ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు ఎన్ని చెప్పినా ప్రజలు తమవైపే నిలిచారన్నారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు ప్రచారం చేశారని ఆగ్రహించారు భట్టి

మిగతా 12లో..

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలపడింది

- ఎక్కువ ఓట్లు.. సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు



హైదరాబాద్, ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు

మిగతా 12లో..

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లుమూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై

మిగతా 12లో..

# సంపాదకీయం

## రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్‌ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్‌ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్ధిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్‌ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్‌ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్‌ఎస్‌ను ఏక కాలంలో విమర్శలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుంకరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్టలేకపోయింది. మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హావా



మొదటిపేజీ తరువాయి..

హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పోరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్‌ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్‌ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్‌ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్‌ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్‌ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్‌ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్‌ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్‌ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

# సీఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా




మొదటిపేజీ తరువాయి..

అలాగే బీఆర్‌ఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆర్‌ఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించుకున్నారు. ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు. కాగా.. ఈ రెండు మున్సిపాలిటీల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించారు. బీఆర్‌ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పైచేయి సాధించింది. జనగామలో హంగ్ నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మున్సిపాలిటీ కైవసం చేసుకునేందుకు ఇండిపెండెంట్లు కీలకంగా మారారు. దీంతో ఛైర్మన్ పీఠం కోసం నలుగురు స్వతంత్ర అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇక మిగిలిన వార్డుల్లో గెలిచిన అభ్యర్థులను పార్టీలోకి చేర్చుకునేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలు పోటాపోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే ఆలియాబాద్ మున్సిపాలిటీలో ఓ అభ్యర్థిని పలువురు వ్యక్తులు కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ 876 వార్డుల్లో గెలుపొందగా.. బీఆర్‌ఎస్ 462 వార్డుల్లో, బీజేపీ 138 వార్డుల్లో విజయం సాధించింది. ఇక గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది. . నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు సాధించింది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ అధికార పార్టీ తన హవాను కొనసాగిస్తోంది. మొత్తం ఒక కార్పొరేషన్, 7 మున్సిపాలిటీలకు గానూ.. 4 మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. భీంగల్ మున్సిపాలిటీలో మొత్తం 12 సీట్లకు గాను కాంగ్రెస్ – 8,బీఆర్‌ఎస్ – 4 స్థానాలు గెలుచుకుంది. . బిచ్కుంద మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ – 8, బీఆర్‌ఎస్ – 2 స్థానాలు దక్కించుకుంది. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ – 10, బీఆర్‌ఎస్ – 1, ఇండిపెండెంట్ – 1 స్థానంలో గెలుపొందారు.




బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను సొంతం చేసుకున్నారు. బిచ్కుంద మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 12 వార్డులకు గానూ 10 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్‌ఎస్ 2 వార్డులను మాత్రమే సొంతం చేసుకుంది.వార్డు 1: కాంగ్రెస్ – గోనె హన్మవ్వ,వార్డు 2: కాంగ్రెస్ – చిన్న మారుతి,వార్డు 3: కాంగ్రెస్ – కార్తీక ధర్పల్,వార్డు 4: బీఆర్‌ఎస్ – బొమ్మల అనితవార్డు 5: బీఆర్‌ఎస్ – శ్యామల,వార్డు 6: కాంగ్రెస్ – నౌషా నాయక్,వార్డు 7: కాంగ్రెస్ – ముజాహిద్,వార్డు 8: కాంగ్రెస్ – షేక్ గులాం సందానీ,వార్డు 9: కాంగ్రెస్ – ధర్పల్ గంగాధర్,వార్డు 10: కాంగ్రెస్ – మఠం మానస,వార్డు 11: కాంగ్రెస్ – భాగ్యలక్ష్మి,వార్డు 12: కాంగ్రెస్ – సీమ షెట్కర్ గెలుపొందారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కౌంటింగ్ పూర్తయింది. బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను కైవసం చేసుకోవడంతో ఇక్కడ బిఆర్‌ఎస్ పాగా వేసింది. మొత్తం 24 వార్డుల్లో బీఆర్‌ఎస్ 13 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీ 8 వార్డులను సొంతం చేసుకోగా.. బీజేపీ అభ్యర్థులు 2 వార్డుల్లో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో విజయం సాధించారు.గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు : బీజేపీ – ముత్యాల శ్యామల,2వ వార్డు: కాంగ్రెస్ – నీళ్ల భాను బాబు,3వ వార్డు: స్వంతంత్ర అభ్యర్థి – దాసరి మురళీకృష్ణ (90 మెజారిటీ)4వ వార్డు: బీఆర్‌ఎస్ – కొంద్రు ప్రవీణ్ కుమార్, 5వ వార్డు: బీఆర్‌ఎస్ – జెర్కొని మమత రాజు,6వ వార్డు: కాంగ్రెస్ – మహమ్మద్ అమీనా బేగం,7వ వార్డు: బీఆర్‌ఎస్ – సుదర్శన్ రెడ్డి, 8వ వార్డు: కాంగ్రెస్ – వర్థ రాందాస్,9వ వార్డు: కాంగ్రెస్ – దారు రాఘవేంద్రరావు,10వ వార్డు: కాంగ్రెస్ – విజయం దొంతర మోని భార్గవి,11వ వార్డు: బీఆర్‌ఎస్ – కొంద్రు శ్రీలత,12వ వార్డు: బీఆర్‌ఎస్ – కొండిగారి త్రిలోక్ కుమార్13వ వార్డు: కాంగ్రెస్ – ఇందూరి శ్రీనివాస్,14వ వార్డు: కాంగ్రెస్ – ఎదుల్లా విజయలక్ష్మి,15వ వార్డు: బీఆర్‌ఎస్– క్యామ శంకర్ (100 ఓట్ల మెజారిటీ),16వ వార్డు: బీఆర్‌ఎస్ – అల్వాల జ్యోతి వెంకటరెడ్డి (343 మెజారిటీ ),17వ వార్డు: బీఆర్‌ఎస్ – మడుపు లక్ష్మమ్మ,18వ వార్డు: బీజేపీ – సిద్ధం భానుప్రియ19వ వార్డు: బీఆర్‌ఎస్ – ఆకుల యాదగిరి,20వ వార్డు: బీఆర్‌ఎస్ – మంద జయ,21వ వార్డు: బీఆర్‌ఎస్ – చిలుక బుగ్గ రాములు,22వ వార్డు: కాంగ్రెస్ – కప్పరి ప్రవంతి,23వ వార్డు: బీఆర్‌ఎస్ – నీలం శ్వేతా24వ వార్డు: బీఆర్‌ఎస్ – గూడూరు గిరీశ్ గెలుపొందారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. అత్యధిక స్థానాల్లో హస్తం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గానూ 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్‌ఎస్, బీజేపీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ఒక్కో స్థానాన్ని దక్కించుకున్నాయి. సుల్తానాబాద్ మున్సిపాటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. 1వ వార్డు: కాంగ్రెస్ – ఈర్ల స్వరూప,2వ వార్డు : కాంగ్రెస్ – గాజుల రాజమల్లు,3వ వార్డు: బీజేపీ – కందునూరి సమత,4వ వార్డు: కాంగ్రెస్ – బిరుదు కృష్ణ,5వ వార్డు: కాంగ్రెస్ – గరిగే శోభారాణి,6వ వార్డు: కాంగ్రెస్ – బాకం సాయికిరణ్,7వ వార్డు: కాంగ్రెస్ – వర ప్రదీప్,8వ వార్డు: కాంగ్రెస్ – చింతల రాజు,9వ వార్డు: కాంగ్రెస్ – టికే ప్రభాకర్,10వ వార్డు: కాంగ్రెస్ – అంతటి పుష్పలత 11వ వార్డు: బీఆర్‌ఎస్ – కల్వల శంకరమ్మ,12వ వార్డు: ఏఐఎఫ్‌బీపీ – అమిరిశెట్టి శ్రావణి,13వ వార్డు: కాంగ్రెస్ – సిద్ధ తిరుపతి,14వ వార్డు: కాంగ్రెస్ – వేగోళం పద్మ,15వ వార్డు: కాంగ్రెస్ – గాదాసు మంజుల గెలుపొందారు.

# కొత్తగూడెం కార్పోరేషన్‌లో కమ్యూనిస్టుల హవా

మొదటిపేజీ తరువాయి..

అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇప్పటికే క్యాంపు రాజకీయాలు వేడెక్కాయి. మొత్తం 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ మిత్రపక్షాలతో కలిసి 25 స్థానాల్లో విజయం సాధించి ముందంజలో ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ 21 డివిజన్లను కైవసం చేసుకోగా, బీఆర్‌ఎస్ 9 స్థానాల్లో గెలుపొంది కింగ్ మేకర్‌గా మారింది. బీజేపీ, సీపీఎం తలో స్థానాన్ని గెలుచుకోగా, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్రులలో ముగ్గురు ఇప్పటికే సీపీఐకి మద్దతు ప్రకటించే అవకాశం ఉండటంతో ఎర్రజెండా పీఠం ఎక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడానికి సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తమ అభ్యర్థులు చేజారిపోకుండా ఉండేందుకు సీపీఐ ఇప్పటికే క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. మరోవైపు, బీఆర్‌ఎస్ గెలిచిన 9 స్థానాలు ఇక్కడ అత్యంత కీలకం కానున్నాయి. కాంగ్రెస్‌తో ఉన్న విభేదాల దృష్ట్యా బీఆర్‌ఎస్ శ్రేణులు సీపీఐకి మద్దతు ఇచ్చే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. పాల్వంచ మున్సిపాలిటీని కొత్తగూడెంలో విలీనం చేసిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు కావడంతో ఈ విజయం అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది.ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ వన్ సైడ్ విజయాలను నమోదు చేసింది. అయితే ఫలితాల వెల్లడి సమయంలో కొన్ని చోట్ల రీకౌంటింగ్ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కేవలం 3 ఓట్ల తేడాతో ఓడిపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన చోట రీకౌంటింగ్ నిర్వహిస్తూ, తమకు అవకాశం ఇవ్వడం లేదని బీఆర్‌ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి.




వైరా, సత్తుపల్లి, కల్లూరులో కూడా ఇదే తరహా వివాదాలు కొనసాగుతున్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడిన నేపథ్యంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అసక్తికర కామెంట్స్ చేశారు. కొత్తగూడెంలో మాతో కలిసొస్తె సీపీఐకి అన్ కండిషనల్ సపోర్ట్ చేస్తామని కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గానూ సీపీఐకి 22, కాంగ్‌స్‌కు 22, బీఆర్‌ఎస్‌కు 8, బీజేపీ, సీపీఎం పార్టీలకు చెరో స్థానం దక్కింది. మిగతా ఆరు చోట్ల ఇండిపెండెంట్లు విజయం సాధించారు. దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. ఇప్పుడు మేయర్ పదవి దక్కాలంటే సీపీఐకి ఇంకా 9 స్థానాలు అవసరం. ఎమ్మెల్యే కూనమనేని ఎక్స్ ఆఫీసియో ఓటుతో పాటు బీఆర్‌ఎస్ 8 ఓట్లు కలిస్తే కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐకి దక్కే అవకాశముంది. ఇవాళ సింగరేణిని కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోచుకుంటున్నాయి. సింగరేణిలో దోపిడిని అడ్డుకోవడంలో మాతో కలిసొస్తే సీపీఐకి మద్దతిస్తామని కేటీఆర్ అన్నారు. ఇవాళ సింగరేణిలో దోపిడీ జరుగుతుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ పట్టించుకోవట్లేదు. అంటే ఈ రెండు పార్టీలు కలిసే సింగరేణిని దోచుకుంటున్నాయి. సింగరేణిలో జరుగుతున్న స్కాంలు, దుర్మార్గాలకు అడ్డు కట్ట వేయాలంటే మేం సీపీఐతో కలిసొస్తామని కూనమనేనికి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

# శివరాత్రి 15 ఆదివారమే

మొదటిపేజీ తరువాయి..

15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

# ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ. 1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చ్ నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశిరచారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

### 75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తాం: పిసిసి చీఫ్ మహేష్

నిజామాబాద్,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి): తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఅరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజమాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్ధిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్‌ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.

నిర్మల్ మున్సిపల్ పీఠం

# కాంగ్రెస్ కైవసం

చైర్మన్, వైస్ చైర్మన్లుగా అప్పల కావ్య, గణేష్ చక్రవర్తి దంపతులు




**ఖానాపూర్ ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని నిర్మల్ మున్సిపాలిటీలో శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో లాజిక్ ఫిగర్ దాటి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది నిర్మల్ మున్సిపాలిటీలో 42 వార్డులు కాగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు 25 మంది గెలుపొందారు బిజెపి 14 వార్డులు కైవసం చేసుకోగా ఎంఐఎం 2 స్థానాలు కాగా అత్యంత ధనసీయంగా 1 స్థానానికే బిఆర్ఎస్ పరిమితమైంది దీంతో మొదట కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జోపటేల్ ఎన్నికల సందర్భంలో చైర్మన్ అభ్యర్థిగా అప్పల కావ్య వైస్ చైర్మన్ అభ్యర్థిగా నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి వైస్ చేర్మన్ గా మున్సిపల్ పీఠాన్ని చేదక్కించుకోబోతున్నారు నిర్మల్ నియోజకవర్గంలో నిర్మల్ పట్టణానికి చెందిన బిజెపి పార్టీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్నా మున్సిపాలిటీలోని 42 కౌన్సిలర్ స్థానాల్లో 14 కే పరిమితం కాగా టిఆర్ఎస్ 1 స్థానం కేవలం ఎంఐఎం 2 స్థానాలకు పరిమితం కావడం గమనార్హం.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ

– కలెక్టర్ అభిలాషా అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాషా అభినవ్ తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి మొత్తం ప్రక్రియను సాఫీగా పూర్తి చేశారని కలెక్టర్ అభినందించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వలన కౌంటింగ్ విజయవంతమైందని వెల్లడించారు. ఈ సందర్భంగా కౌంటింగ్‌లో పాల్గొన్న సిబ్బంది, భద్రతా సిబ్బంది, సంబంధిత అధికారులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు.

## క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఐ కూటమి ఘన విజయం

– కాంగ్రెస్ సింగిల్ డిజిట్‌కే పరిమితం



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఐ కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 22 వార్డుల్లో జరిగిన ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యంతో 14 సీట్లను కైవసం చేసుకుని మున్సిపల్ పాలనపై తమ పట్టు చాటుకున్నారు. బిఆర్ఎస్ 10 వార్డుల్లో, సిపిఐ 4 వార్డుల్లో విజయం సాధించగా, మొత్తం 14 స్థానాలు కూటమి ఖాతాలో చేరాయి. కాంగ్రెస్ పార్టీ 7 స్థానాలకే పరిమితమై నిరాశను చవిచూసింది. ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ప్రారంభ కౌంటింగ్ రౌండ్ల నుంచే కూటమి అభ్యర్థులు ఆధిక్యం కనబరుస్తూ పలు వార్డుల్లో స్పష్టమైన మెజారిటీలతో గెలుపొందారు. స్థానిక రాజకీయ సమీకరణాల్లో వచ్చిన మార్పులు, సమన్వయంతో సాగిన ప్రచారం కూటమికి అనుకూలంగా మారినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఫలితాల అనంతరం కూటమి నాయకులు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నేతలు ఫలితాలపై సమీక్ష చేపట్టి భవిష్యత్ వ్యూహరచనకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. క్యాతనపల్లి మున్సిపల్ పాలనలో ఇకపై బిఆర్ఎస్--సిపిఐ కూటమి కీలక పాత్ర పోషించనుంది. కౌంటింగ్ సెంటర్ దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ఏసీపీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి మూడంచల భద్రతను అమలు చేశారు.

## మానసిక ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలి



**జన్నారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** మానసిక ఒత్తిడికి గురి కాకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని తపాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలో డాక్టర్ ఉమాశ్రీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలకు వెళ్లే సమయంలో తొందర పడవద్దని, సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని సరైన నిద్ర మంచి ఆహారం యోగా మెడిటేషన్ వల్ల మానసిక ఒత్తిడిని నివారించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. పరీక్షా ఫలితాలు ఏ విధంగా వచ్చిన సానుకూల దృక్పథంతో ఉండాలని సూచించారు అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన వంటశాల పరిసరాలను పరిశీలించి నిర్వాహకులకు పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సందీప్, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఆశా కార్యకర్త లలిత, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రిక, గోపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీలో మిశ్రమ ఫలితాలు

– బంగపడ్డ అధికార పార్టీ – పుంజుకున్న బిజెపిపార్టీ





**ఖానాపూర్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలే దక్కాయి నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిళాల ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు భారీ బందోబస్తు మధ్య జరిగింది ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి చెందిన 12 వార్డుల్లో 3 అధికార కాంగ్రెస్ పార్టీకి దక్కగా 1 స్వతంత్ర అభ్యర్థి గెలుపొంది వెంటనే కాంగ్రెస్ లో చేరడంతో నాలుగు చేరింది మొదటినుంచి పుంజుకున్న బిజెపి పార్టీ గతంలో 1ఒక్కటితో సరపెట్టు కోగా నేడు 4 కు పెంచుకోగలిగింది బి ఆర్ఎస్ పార్టీ సైతం, 4గురు కౌన్సిలర్లను గెలుచుకొని 12 లో తలా 4 చొప్పున అందులో ఖానాపూర్ మున్సిపాలిటీలో పడిపోయింది. 1 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గొర్రె తిరుమల 336 ఓట్లు రాగా సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 31 మెజార్టీతో గెలుపొందింది అలాగే 2 వార్డులో చెందిన తాళ్లపల్లి రాజ గంగన్న 583 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 205 భారీ మెజార్టీతో గెలుపొందారు3 వార్డులో అనూహ్యంగా స్వతంత్ర అభ్యర్థి సాజిద బేగం జమల్ కురిషి 370 ఓట్లు పొంది సమీప బిజెపి అభ్యర్థిపై 21 ఓట్ల మెజార్టీతో గెలువగా 5 వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థి మేసా పోసానికి 458 ఓట్లు రాగా కేవలం నాలుగు ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి నేత పవిత్ర శ్యామ్ లపై గెలుపొందింది 6 వార్డులో అత్యంత ఉత్కంఠగా సాగిన బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల్లో బి ఆర్ఎస్ అభ్యర్థి మహమ్మద్ సోయాబ్ 453 ఓట్లతో సమీప బీజేపీ అభ్యర్థి పై 75 ఓట్ల తేడాతో గెలుపొందారు 7వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నిమ్మల రమేష్ 300 ఓట్లు సాధించి బిజెపి అభ్యర్థి పై స్వల్ప 12 ఓట్ల తేడాతో గెలుపొందారు 8 వ వార్డులో బిజెపి మహిళా అభ్యర్థి బొప్పారపు సత్యవతి 524 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి పై 123 ఓట్లతో గెలుపొందింది 9వ వార్డుకు చెందిన అంకం మౌనిక మహేందర్ బిజెపి అభ్యర్థి సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 117 ఓట్లతో గెలుపొందారు 10 వార్డులో బండి పల్లి సింధుజ ప్రకాష్ గౌడ్ 439 ఓట్లు రాగా సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై 116 ఓట్ల తేడాతో గెలుపొందారు

11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చిన్నం సత్యనారాయణ (రాజుర సత్యం) కాంగ్రెస్ అభ్యర్థి 685 కోట్లతో సమీప బిజెపి అభ్యర్థి పై 178 ఓట్లతో గెలుపొందడం గమనార్హం పట్టణంలో గల కాంగ్రెస్ ఎతర పార్టీలన్నీ, జేఏసిలు ఒకటైన రాజురా సత్యం గెలుపును అడ్డుకోలేకపోయారు12 వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థి తొడసం ఇందిరా 554 ఓట్లతో సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 126 మెజార్టీతో గెలుపొందారు.

**తారుమరైన ఖానాపూర్ మున్సిపల్ ఫలితాలు :** అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఖానాపూర్ మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్న స్థానిక శాసనసభ్యులు నిర్మల్ జిల్లా అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రితీష్ కాషాయ జెండా

బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాలా ఎగరవేతలు అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ ల వ్యూహ ప్రతి వ్యూహాలు బెడిసి కొట్టి ఫలితాలు తార్మారై తల 4 సీట్లకు పరిమితమై ఏపార్టీకి సరైన దక్కలేదు దింతో పీఠాన్ని దక్కించుకునే ప్రయత్నంలో తలమునకలు అవుతున్నట్టు తెలిసింది

**టిఆర్ఎస్ బిజెపిల తో చైర్మన్ పాలకవర్గం ఏర్పటయ్యేనా? :**

12లో 3 కాంగ్రెస్ స్వతంత్ర అభ్యర్థి కలిపి 4 బిఆర్ఎస్ 4 బీజేపీలు 4 ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీతో పొత్తు బిఆర్ఎస్ బిజెపి లు ససే మీరా కల్వక పోగా బిజెపి బిఆర్ఎస్‌లో కలిసి ఖానాపూర్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

తలో రెండున్నర సంవత్సరాలు చైర్మన్ వైస్ చైర్మన్ ల దక్కించుకొని పాలకవర్గం ఏర్పాటు చేస్తారని ఊహాగానాలు పట్టణంలో చెలరేగాయి ఫలితం ఎలా ఉండబోతుందో 16 తేదీ వరకు వేచి చూడాల్సిందే నని పరిశీలకులు భావిస్తాం.

# విద్యావంతులు, నైతిక విలువలు కలిగిన వారు రాజకీయాల్లో రావాలి : కృష్ణ రాంటెంకి



**చింతలమానేపల్లి:ఫిబ్రవరి 13,(ప్రజాజ్యోతి). ప్రతినిధి :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం రాంటెంకి క్రిష్ణ, సమాచారహక్కు రక్షణ చట్టం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించు చైతన్య పరుస్తున్నారు. వారు మాట్లాడుతూ భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం, ఇక్కడ ప్రజలే ప్రభుత్వాన్ని ఎంపిక చేస్తారు. కానీ, రాజకీయాల్లో విద్యావంతులు, నైతిక విలువలు కలిగిన వారి సంఖ్య తక్కువగా ఉండటం ఒక పెద్ద సమస్య. డబ్బు, మద్యం, అవినీతి వంటి అంశాలు రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

విద్యావంతులు, నైతిక విలువలు కలిగిన వారు రాజకీయాల్లో రావడం ఎందుకు అవసరం?

**సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశ్యం:**

విద్యావంతులు, నైతిక విలువలు కలిగిన వారు సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వస్తారు.

**నిజాయితీ, పారదర్శకత :** వారు నిజాయితీ, పారదర్శకత వంటి విలువలను పాటిస్తారు, ఇది ప్రభుత్వాన్ని మరింత అందుబాటులోకి తెస్తుంది. సమాజాభివృద్ధి: వారు సమాజాభివృద్ధికి కృషి చేస్తారు, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తారు. అవినీతిని నిర్మూలించడం: వారు అవినీతిని నిర్మూలించడానికి కృషి చేస్తారు, ప్రభుత్వాన్ని మరింత నిజాయితీగా మారుస్తారు.

డబ్బు, మద్యం వంటి అంశాలు రాజకీయాల్లో ఎలా ప్రభావం చూపుతున్నాయి? అవినీతి పెరుగుదల: డబ్బు, మద్యం వంటి అంశాలు అవినీతిని పెంచుతాయి, ప్రభుత్వాన్ని నాశనం చేస్తాయి. ప్రజల నమ్మకం కోసం: ప్రజలు ప్రభుత్వం, రాజకీయ నాయకులపై నమ్మకం కోల్పోతారు.

– సమాజాభివృద్ధి మందకొడవడం: సమాజాభివృద్ధి మందకొడవడం, ప్రజల సమస్యలు పరిష్కారం కాకపోవడం. విద్యావంతులు, నైతిక విలువలు కలిగిన వారు రాజకీయాల్లో రావడానికి ఏమి చేయాలి?---

విద్యావంతులను ప్రోత్సహించడం: విద్యావంతులను రాజకీయాల్లోకి రావడానికి ప్రోత్సహించాలి.

--నైతిక విలువలను పెంపొందించడం: నైతిక విలువలను పెంపొందించడానికి విద్యా వ్యవస్థలో మార్పులు చేయాలి.

-అవినీతిని నిర్మూలించడం: అవినీతిని నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలి-- ప్రజల అవగాహన పెంచడం: ప్రజల అవగాహన పెంచడం, వారిని రాజకీయాల్లో పాల్గొనేలా చేయాలి. విద్యావంతులు, నైతిక విలువలు కలిగిన వారు రాజకీయాల్లో రావడం భారతదేశానికి అవసరం. డబ్బు, మద్యం వంటి అంశాలు రాజకీయాల్లో ప్రభావం చూపకుండా చూడాలి. ప్రజలు, విద్యావంతులు, రాజకీయ నాయకులు కలిసి ఈ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలనిసమాచారహక్కు చట్టం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నిర్వహణదికులు రాంటెంకి క్రిష్ణ పేర్కొన్నారు.

# ప్రైవేట్ కాంటాల పెత్తనం - రైతు శ్రమకు తగిన ధర దొరుకుతుందా?







- ఆసిఫాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా పత్తి కాంటాలు
- అధికారుల పర్యవేక్షణ శూన్యం మద్దతు ధర తగ్గించి కొనుగోళ్లు
- పత్తి రైతులు తీవ్ర ఆందోళన కూలీ ఖర్చులు పోగా చేతిలో మిగిలేది శూన్యం రైతుల ఆవేదన
- తేమ పేరుతో ధర కోతలు – పత్తి రైతులపై భారమైన దెబ్బ
- అధికారుల నిర్లక్ష్యంతో దళారుల ఆధిపత్యం పెరుగుతోందా?
- పత్తి రైతుల కష్టాలు రెట్టింపు – తక్షణ చర్యల కోసం డిమాండ్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్‌లో ప్రైవేట్ పత్తి దళారుల ఆధిపత్యం రైతుల కష్టానికి న్యాయం ఎప్పుడెప్పుడనేది గమనార్హం. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా పత్తి సీజన్ ప్రారంభమైన నాటినుంచి ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రైవేట్ కాంటాలు వరుసగా ఏర్పడటం చర్చనీయాంశంగా మారింది. తాత్కాలిక షెడ్లు, తూకం యంత్రాలు, పెద్ద ఎత్తున నిల్వ చేసిన పత్తి కట్టలు చూస్తే ఇవి అధికారిక జిన్నింగ్ మిల్లులా అనిపిస్తున్నాయి. కానీ రైతులు చెబుతున్న వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని తెలుస్తోంది. మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోళ్లు ప్రభుత్వం ప్రతి సంవత్సరం పత్తికి కనీస మద్దతు ధర ప్రకటిస్తుంది. అయితే ఆ ధర రైతులకు నిజంగా అందుతోందా అన్న ప్రశ్నకు సమాధానం మాత్రం నిరాశ కలిగించేలా ఉందని రైతులు వాపోతున్నారు. తేమ ఎక్కువగా ఉంది ఫైబర్ నాణ్యత తగ్గింది. మిశ్రమం ఉంది వంటి కారణాలు చూపుతూ క్వింటాల్‌కు వందల రూపాయలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అత్యవసరంగా నగదు అవసరం ఉన్న రైతులు ఆ తగ్గింపు ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. పెరుగుతున్న సాగు ఖర్చులు పత్తి సాగు ఖర్చులు సంవత్సరానికొకసారి పెరుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్ దున్నింపు, నీటి పంపులు, కూలీలకు చెల్లింపులు ఇతర కలిపి ఎకరాకు భారీ పెట్టుబడి అవుతోంది. పంటను తీసి మార్కెట్‌కు తరలించడానికి రవాణా ఖర్చులు కూడా భారం పెంచుతున్నాయి. ఈ ఖర్చులన్నీ పెట్టి చివరికి సరైన ధర దక్కకపోతే రైతుల ఆర్థిక స్థితి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తమవుతోంది.

**రహదారుల పక్కనే కాంటాలు -- ట్రాఫిక్ సమస్యలు :** ప్రధాన రహదారి పక్కనే పత్తి బండ్లు వరుసగా నిలిపి కొనుగోళ్లు జరపడం వల్ల ట్రాఫిక్‌కు ఆటంకం కలుగుతోందని స్థానికులు అంటున్నారు. పత్తి కట్టలు రహదారికి ఇరువైపులా పేరుకుపోవడం, ట్రక్కులు నిలిపివేయడం వంటివి ప్రమాదాలకు దారితీసే అవకాశముందని చెబుతున్నారు. ఈ కాంటాలకు సరైన అనుమతులు ఉన్నాయా? తూకం యంత్రాలు ధృవీకరించబడ్డవేనా? అన్న అంశాలపై స్పష్టత లేకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? రైతుల ప్రకారం, పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్తి కొనుగోళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసే దళారులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాలు సమయానికి పనిచేస్తే, వేగవంతమైన చెల్లింపులు ఉంటే రైతులు ప్రైవేట్ దళారుల వద్దకు వెళ్లరని వారు అభిప్రాయపడుతున్నారు. రైతుల కుటుంబాలపై ప్రభావం పత్తి రైతుల ఆదాయం ప్రధానంగా ఒకే సీజన్‌పై ఆధారపడుతుంది. ఆ సీజన్‌లోనే ధరలు తగ్గిపోతే కుటుంబాల ఆర్థిక స్థితి దెబ్బతింటుంది. పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, అప్పుల చెల్లింపులు ఇతర ఏదైనా ఖర్చులు పెరుగుతాయి. ఈ ఆదాయంపైనే ఆధారపడి ఉంటాయి. సరైన ధర రాకపోతే రైతులు అప్పుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. రైతు సంఘాల ప్రధాన డిమాండ్లు మద్దతు ధరకు కట్టుబడి కొనుగోళ్లు జరిగేలా కఠిన పర్యవేక్షణ,అక్రమ ప్రైవేట్ కాంటాలపై తక్షణ చర్యలు తూకం యంత్రాల తనిఖీలు, పారదర్శకత,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది పెంపు రైతులకు తక్షణ చెల్లింపుల వ్యవస్థ.

**పరిష్కారం ఏంటి?** రైతులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వ యంత్రాంగం చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంటున్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి పత్తి కొనుగోళ్లను పర్యవేక్షించాలి. రైతులకు అవగాహన కల్పించి, అధికారిక మార్కెట్ యార్డుల్లోనే విక్రయించేందుకు ప్రోత్సహించాలి. మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయాలి. పత్తి రైతు కష్టం వృథా కాకుండా, న్యాయమైన ధర దక్కేలా చర్యలు తీసుకోవడం అత్యవసరం. లేదంటే ప్రైవేట్ దళారుల ఆధిపత్యం మరింత పెరిగి, రైతుల ఆర్థిక స్థితి సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని జిల్లావాసులు కోరుతున్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థుల ఆశలు

# గల్లంతు

### నిరాశ నిస్రుహలో గెలిచి ఒక్కరు ఓడి ఇద్దరు

**ఖానాపూర్ ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మున్సిపాలిటీలో అనూహ్య రీతిలో ఫలితాలు వెలువడడంతో చైర్మన్ అభ్యర్థులుగా పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ 12 వార్డుల్లో తల 4 గురితో సరి పెట్టుకున్నారు అయితే చైర్మన్ పదవి ఆశించి బరిలోకి దిగిన బిజెపి అభ్యర్థి3వార్డులో మాజీ ఎంపీపీ ఆకుల శోభారాణి శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థి సాజిదా బేగం జమాల్ కురిషి లపై కేవలం 21 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు మొద టినుంచి బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా ప్రచారంలో నిలిచి పట్టణంలోని 4 వార్డ్‌లో తోట సుమిత రామ్ పోటీ చేసి మూడో స్థానానికి పరిమితమైబిజెపి అభ్యర్థితో ఓటమి పాలయ్యారు ఎన్నికల్లో గెలవకపోవడంతో అదృష్టం చేజారి పోయిందని నిరాశలో ఇద్దరూ అభ్యర్థులు ఉండగా అధికార పార్టీకి చెందిన అభ్యర్థి చిన్నం సత్యనారా యణ (రాజు రా సత్యం) బిజెపి అభ్యర్థి ఎనిగందుల నారాయణపై 178 ఓట్ల తేడాతో గెలిచి పోరంలేక నిరాశకులోన్ అవుతున్నట్లు తెలిసింది తాను ఒకటి తలచితే దైవం ఒకటి తల్చిందన్న నానుడి సత్యం ఈ ముగ్గురి అభ్యర్థులకు ఓడిన గెలిచిన. తలరాతలు సక్రమంగా ఉంటేనే పదవి దక్కుతుందన్న పెద్దల మాట సద్ధి ముటా కోల్పోయిందని స్థానిక పట్టణ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. రానున్న 16వ తేదీ పాలకవర్గం ఏర్పాటు వరకు ఏం జరగనుందో వేచి చూడాల్సిందే.

## ఎలుగుబంటి సంచారం

# జాగ్రత్త



**బోథ్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** బోథ్ ప్రాంత అడవులలో ఎలుగుబంటి సంచరిస్తున్నట్లుగా శుక్రవారం ఎఫ్ఎస్ఓ ముంతాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు జాగ్రత్తలను ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఉపాధి కూలీలకు పనిచేస్తున్న సమయంలో అడవిలో జాగ్రత్తగా ఉండాలని గుంపులు గుంపులు గానే ఉంటూ పనులు కొనసాగించుకోవాలని సూచించారు. అలాగే తునికాకు సేకరణకు అడవిలోకి ఎవరు వెళ్ళవద్దని తెలి పారు. ఎలుగుబంటి కాకుండా పులి చిరుతపులులు సైతం మన ప్రాంతంలో సంచరిస్తున్నట్లుగా తెలిపారు. దీంతో ఎవరు కూడా అడవిలోకి వెళ్ళవద్దని ప్రమాదం బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఎఫ్‌బిఓ రాదే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ బల్దియాలో

# హస్తం హవా

- బలమైన పోటీనిచ్చిన కమలం
- రెంటికే పరిమితమైన ఎంఐఎం
- ఒక్కరినే కారెక్కించారు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ మున్సిపల్ లో జరిగిన ఎన్నికల ఫలితాల్లో హస్తం ఎక్కువ వార్డులను గెలిచి తన హవాను చాటుకుంది. కాంగ్రెస్ పార్టీ ఊహించినట్టుగానే మెజార్టీ సీట్లను కైవసం చేసుకుంది. మరోసారి కాంగ్రెస్ నిర్మల్ పుర పీఠాన్ని చే జిక్కంచూకోవడానికి మార్గం సుగమం చేసుకుంది. అధిష్ఠానం నుంచి చైర్మన్ గా గ్రీన్ సిగ్నల్ అందుకున్న అప్పుల గణేష్ పావులు కదిపి తన వాళ్ల గెలుపును సులభం చేశారు .కాంగ్రెస్ అభ్యర్థులకు నియోజక ఇంచార్జ్ శ్రీహరిరావు, మాజీ మంత్రులు వేణుగోపాలాచారి, అల్లోల ఇంద్రజిత్ రెడ్డిలు ప్రచారం చేయడం మరింత కలిసోచ్చిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. నిర్మల్లో భారతీయ జనతాపార్టీ ఆదరణ చెక్కు చెదరలేదని మరో మారు ఓటర్లు రుజువు చేశారు .10 వార్డులలో గెలిచి అభ్యర్థులు తమ సత్తాచాటారు. ఎంఎల్ఏ మహేశ్వర రెడ్డి మరింత సమయాన్ని కేటాయించినట్లయితే మరిన్ని వార్డులు గెలిచేదని విశ్లేషకులు అంటున్నారు .బిఆర్ఎస్ రెండు సీట్లను కైవసం చేసుకోగా .ప్రభావితం చూపుతుందనుకున్న ఎంఐఎం రెండవ వార్డుల్లో గెలిచింది.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ విజయవంతం

## జిల్లా స్థాయి సీఎం కప్2025-26 క్రీడలను ప్రారంభించిన డి ఈ ఓ విజయలక్ష్మి

గద్వాల ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు శుక్రవారం వారం ఇండోర్ స్టేడియంలో సీఎం కప్ క్రీడాపోటీలను జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మి ప్రారంభం చేశారు.విద్యార్థుల నుద్దేశించి డి ఈ ఓ విజయలక్ష్మి మాట్లాడుతు,గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి లో గ్రామీణ క్రీడాకారులు ఎదగాలని లక్ష్యం తో ముఖ్యమంత్రి ప్రతేకకంగా క్రీడాపోటిలను నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామీణ,మండల,తాలూకా స్థాయి లో ప్రతిభ చాటిన వారు జిల్లా స్థాయి లోను ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి లో జోగులాంబ గద్వాల జిల్లా కు పేరు తేవాలని అన్నారు.క్రిడల్లో ప్రతిభ వున్నవారే



ఆరోగ్య వంతులని ప్రతి ఒక్కరు ఆరోగ్యాంగా మానసిక వికాసభివృద్ధితో ఉండాలన్నారు.కార్యక్రమానికి డి వై ఎస్ ఓ కృష్ణయ్య అధ్యక్షత వహించారు.క్రీడాకారులు నిద్దేశించి మాట్లాడుతు జిల్లా నుంచి ప్రాతినిత్యం వహించి జిల్లాకుపేరు తేవాలన్నారు. శుక్రవారం అథ్లెటిక్స్,టేబుల్ టెన్నిస్,షటిల్ బాడ్మింటన్,యోగ,హాకీ,తదితర క్రీడలు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో,ఎస్ జి ఎఫ్సెక్రెటరీ డాక్టర్ తోట శ్రీనివాసులు,వ్యాయమ ఉపాధ్యాయులు వి.శ్రీనివాసులు,బషీర్ స్టేడియం ఇంచార్జి,హైమావతి,అనూష,సుహాసిని,బీసన్న,సతీష్, నగేష్ బాబు,నరసింహారాజు,ఆనంద్,వెంకట్రాములు,దేవేంద్ర నాయుడు,తదితరులు పాల్గొన్నారు.మొదట జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను డి ఈ ఓ విజయ లక్ష్మి, ప్రారంభించిన అనంతరం గెలుపొందిన క్రీడాకారులు కు మెడల్స్,సర్టిఫికెట్స్ అందజేశారు.

## జర్నలిస్టు కుటుంబానికి ప్రజల పట్టం - 24వ డివిజన్‌లో రాధా గోవర్ధన్ ఘన విజయం

- ప్రతిపక్షాల ప్రలోభాలకు చెక్... అభివృద్ధికే ఓటేసిన ప్రజలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుండగా, 24వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రాధా గోవర్ధన్ గౌడ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీనియర్ జర్నలిస్ట్ గోవర్ధన్ గౌడ్ సతీమణిగా బరిలోకి దిగిన ఆమెకు ఓటర్లు ఘన స్వాగతం పలికి గెలుపు కిరీటం కట్టబెట్టారు. ఈ వార్డులో ప్రతిపక్షాలు శతవిధాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ, డబ్బు–మద్యం ప్రలోభాలు చూపించినప్పటికీ ప్రజలు మాత్రం అభివృద్ధి చేసిన వారికే మద్దతుగా నిలిచారు. స్థానికుడిగా కాలనీలోనే నివసిస్తూ ప్రతి సమస్యను తన సమస్యగా తీసుకుని పరిష్కారం కోసం కృషి చేసిన గోవర్ధన్ గౌడ్ సేవలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. "సమస్య వచ్చినప్పుడు ముందుంటాం" అనే భరోసా ప్రజల్లో విశ్వాసాన్ని




పెంచింది. కుల, మత భేదాలకు అతీతంగా వార్డును అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీకి ప్రజలు మద్దతు తెలపడంతో కాంగ్రెస్ అభ్యర్థికి ఏకపక్ష విజయమొచ్చింది. చివరకు ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. విజయం అనంతరం రాధా గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని వందకు వంద శాతం నెరవేర్చుతామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.


స్థానిక సమస్యల పరిష్కారం, కాలనీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని కొత్త కార్పొరేటర్ స్పష్టం చేయడంతో 24వ డివిజన్ ప్రజల్లో ఆశలు మరింత పెరిగాయి.

## ఐజ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులకు ఘన సన్మానం

-శాలువా,పూలమాలతో సత్కరించిన ఎమ్మెల్సీ చల్లావెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 14: అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐజ మున్సిపాలిలో 11వ తేదీ ఓటింగ్ జరగగా 13 వ తేదీన శుక్రవారం ఫలితాలు తెలుపగా ఆ ఫలితాలలో ఐజ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా 13 వార్డులు బీఆర్ఎస్ పార్టీ తరపున మెజార్టీతో గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులను ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా





మిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ని మర్యాదపూర్వ కంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు.అనంతరం వారిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

గద్వాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ ముందంజ

కాంగ్రెస్ పార్టీ 16 కౌన్సిలర్ స్థానాలు కైవసం

కీలకంగా మారిన ఇండిపెండెంట్ అభ్యర్థులు 2

గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీలో చేరిక?

గద్వాల ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): గద్వాల మున్సిపాలిటీ ఎన్నికలు ఫిబ్రవరి 11న ముగిసింది.ఫిబ్రవరి 13వ తారీకు గోనుపాడు దగ్గర ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ ఉదయము ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగింది. ప్రతిక్షణం ఓట్ల లెక్కింపు ప్రక్రియ అభ్యర్థులకు టెన్షన్ పుట్టించింది.ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా 8వ వార్డు,23వ వార్డులలో కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులకు రెండు ఓట్ల తేడా రావడంతో ఈ రెండు చోట్ల ఎన్నికల ప్రక్రియ అభ్యర్థులకు ఉత్కంఠ భరితంగా మారింది.

8వ,వార్డులో రెండు ఓట్ల తో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రీకౌంటింగ్ అడుగగా మూడుసార్లు రీకౌంటింగ్ పెట్టినా కూడా ఫలితాలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఒక ఓటు రావడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మళ్లీ రీకౌంటింగ్ అడగగా మొదట కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓటు చెల్లదని పక్కకు పెట్టిన దానిని మళ్లీ అధికారులు కౌంటింగ్ లోకి తీసుకోవడం జరగడంతో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు అదనంగా వచ్చింది. బి ఆర్ ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులకు సమానంగా ఓట్లు వచ్చాయని చివరకు ఇద్దరు మధ్య డిప్ సిస్టం ద్వారా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటమ్మను విజయం వరించినట్లు అధికారులు తెలిపారు.23వ,వార్డులో బిఆర్ఎస్ – కాంగ్రెస్ అభ్యర్థి మధ్య రెండు ఓట్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి రావడంతో రీకౌంటింగ్ పెట్టిన కూడా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి రెండు ఓట్లు మెజార్టీ రావడంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి 2 ఓట్లు మెజార్టీ తో విజయం సాధించనట్లు అధికారులు ధృవీకరించారు.అయితే 8వ వార్డులో మొదటగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించిందని చెప్పిన అధికారులు మరల పిలిపించుకొని కౌంటింగ్ లో పొరపాట్లు జరిగాయని రీకౌంటింగ్ పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పిలిపించుకొని రీకౌంటింగ్ పెట్టిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థికి ఒక ఓటు రావడం జరిగిందని అధికారులు మల్లా రీకౌంటింగ్ పెట్టిన రెండు మూడు పర్యాయాలు బి ఆర్ ఎస్ పార్టీకి ఒక్క ఓటు అనుకూలంగా రావడం జరిగిందని దీని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు మరల రీకౌంటింగ్ తో మోసానికి పాల్పడి మొదటగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి చల్లని ఓడును



అధికారులు పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా చెల్లని ఓటును జమ చేసి సమానంగా రావడంతో డిప్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎంపిక చేశారని బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మండిపడ్డారు.కౌంటింగ్ లో ఉన్న అధికారులే అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించినట్లు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెలిపారు.

★గద్వాల మున్సిపాలిటీ 37వార్డుల ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.1వ,వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లె పోగు చిన్న రాములు కాంగ్రెస్ అభ్యర్థి పై 153 ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు.2వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీ నరసమ్మ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పై 175 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.3వ,వార్డు కాంగ్రెస్ పార్టీ యం. నాగులు బి ఆర్ ఎస్ అభ్యర్థి పై 199 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.4వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లలితమ్మ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై 285 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు 5 వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సంటెన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 167 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.6వ,వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి శాలన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై 32 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.7వ,వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి టి ఎన్ ఆర్ జగదీష్ కాంగ్రెస్ అభ్యర్థి పై గెలుపొందారు.8వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటమ్మ,9వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామలింగేశ్వర కాంబ్లే,10వ,వార్డు కాంగ్రెస్ పార్టీ ఆలియా బేగం, 11వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహిత అంజుమ్,12వ,వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లత,13వ,వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి కుమ్మరి శ్రీనివాసులు,14వ,వార్డు వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంజిపేట శంకర్,15వ,వార్డు ఏఐఎంఐఎం పార్టీ అభ్యర్థి రేష్మా,16వ,వార్డు కాంగ్రెస్ పార్టీ వేదవతి,17వ,వార్డు బీజేపీ పార్టీ మానస,18వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సులోచనమ్మ,19వ,వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి రామాంజనేయులు,20వ,వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నరసింహులు,21వ,వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పులిపాటి వెంకటేష్.22వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లత,23వ,వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనిత కుమారి,24వ,వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల గోపాల్,25వ,వార్డు బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మోహన్,26వ,వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి కృష్ణవేణి, 27వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోవిందు, 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చంద్ర శేఖర్,29వ, వార్డు ఇండిపెండెంట్ కరాటే అభ్యర్థి సత్యం,30వ,వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి పి.చంద్ర శేఖర్,31వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బంగి ప్రియాంక,32వ,వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ముత్యాల లక్ష్మి,33వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జయలక్ష్మి,34వ,వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి రామలక్ష్మి,35వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాబర్,36వ,వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కమ్మరి సునీత,37వ,వార్డు బిఆర్ఎస్ మంజుల రాణి లు గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థులకు కలెక్టర్



చేతుల మీదుగా అభ్యర్థులకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.గద్వాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కి 16 వార్డులు,బిఆర్ఎస్ పార్టీ కి 11 వార్డులు,బీజేపీ పార్టీ కి 07 వార్డులు.ఇండిపెండెంట్ 2 వార్డు లు, ఏఐఎంఐఎం 1వార్డు గెలుపు సాధించినట్లు అధికారులు ధృవీకరించారు.

ఐజ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 7వార్డులు కైవసం చేసుకోగా టిఆర్ఎస్ పార్టీ 13 స్థానాలు కైవసం చేసుకుని చైర్మన్ స్థానం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుంది.

అల్లంపూర్ మున్సిపాలిటీలో మొత్తము 10 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 5 స్థానాలు కైవసం చేసుకోగా బిఆర్ఎస్ పార్టీ 5 స్థానాలు కైవసం చేసుకున్నాయి.

వడ్డేపల్లి మండలంలో 10 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ1, బిఆర్ఎస్ పార్టీ 1, సింహం గుర్తు పార్టీ ఏ ఐ ఎఫ్ బి 8 స్థానాలు కైవసం చేసుకోగా సింహం గుర్తు పార్టీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుంటుంది.

గద్వాల మున్సిపాలిటీలో 32 వ వార్డు 29వ వార్డు అభ్యర్థులు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఫుట్బాల్ గుర్తుతో విజయం సాధించగా ఇందులో 29వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన ఎంకే సత్యం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. 32 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ముత్యాల లక్ష్మి మాత్రం కాంగ్రెస్ పార్టీలో చేరలేదని సోషల్ మీడియాలో వస్తున్న వాస్తవాలు అవాస్తవమని ఇండిపెండెంట్ అభ్యర్థిగానే ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం.

## సీఎం సొంత ఇలాఖ లో.. కాంగ్రెస్ హవా

- మూడు మున్సిపాలిటీలో రెపరెపలాడిన కాంగ్రెస్ జెండా
- కల్వకుర్తిలో బి ఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితం
- కొల్లాపూర్ నాగర్ కర్నూల్ లో
- రెండో స్థానానికి పరిమితమైన బి ఆర్ ఎస్

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి నిర్వహించిన.. మున్సిపల్ ఎన్నికల్లో ఫలితాల్లో భాగంగా శుక్రవారం వెలువడిన ఫలితాల్లో నాగర్ కర్నూల్ జిల్లా మూడు మున్సిపాలిటీ అయిన కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ కేంద్రంలో 24 వార్డులు ఉండగా అందులో కాంగ్రెస్ 18 స్థానాలు కైవాసం చేసుకోగా బి ఆర్ ఎస్ పార్టీ ఆరు స్థానంలో రెండో స్థానానికి పరిమితమైంది.. కాగా బిజెపి 22 స్థానాల్లో పోటీ చేయగా ఒక్క స్థానం కూడా గెలవలేకపోయింది. కొల్లాపూర్ నియోజక వర్గంలో మున్సిపల్ 19 వార్డులు ఉండగా 16 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకుని కొల్లాపూర్ మంత్రి ఇలాఖ లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. కొల్లాపూర్ లో బి ఆర్ఎస్ పార్టీ మూడు స్థానాలకు పరిమితమైంది బిజెపి పార్టీ అభ్యర్థులు ఓటు బ్యాంకు పై ప్రభావితం చూపారు తప్ప ఏ ఒక్క వార్డులో కూడా గెలవలేకపోయారు. అదేవిధంగా కల్వకుర్తి మున్సిపాలిటీలో 22 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లో విజయ దంకా ముగించగా బిజెపి పార్టీ






5 వార్డుల్లో విజయంక మోగించి రెండో స్థానానికి పరిమితం కాగా.. బి ఆర్ ఎస్ పార్టీ మూడు వార్డుల్లో గెలుపొంది మూడో స్థానానికి పరిమితమైంది.. ఎనిమిదో వార్డ్ నుంచి స్వతంత్ర అభ్యర్థి గెలుపొందాడు.. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి ఇలాఖ లో మూడు మున్సిపాలిటీ కేంద్రాల్లో కాంగ్రెస్ జెండా రెపరెప లాడింది. ఇదిలా ఉండగా.. ఇన్ని రోజుల నుండి ఎదురుచూస్తున్న ఎన్నికల ఫలితాల ఉత్కంఠకు తెరపడింది.. జిల్లా వ్యాప్తంగా పట్టణ కేంద్రాల్లో పండుగ వాతావరణం నెలకొంది. గెలిచిన అభ్యర్థులు టపాసాలు కాల్చుతూ.. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాల్లో జరుపుకుంటూ పట్టణ కేంద్రాల్లో భారీ ర్యాలీగా తరలి వెళ్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ముందస్తుగా పోలీస్ బలగాలు మోహరించి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

## కొప్పునూర్ వసతిగృహంలో 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమం

చిన్నంబావి,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి) చిన్నంబావి,మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహంలో శుక్రవారం 'ఫ్రైడే–డ్రైడే' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కర్లు హాస్టల్ అంతటా శుభ్రత పనులు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజూ ఇలాగే వసతిగృహాన్ని శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరమవుతాయని తెలిపారు. ముఖ్యంగా ఈగలు, దోమల బారి



నుంచి రక్షణ పొందవచ్చన్నారు. కష్టం అనుకోకుండా ఇష్టంతో పనిచేసి హాస్టల్‌ను శుభ్రంగా ఉంచేందుకు వర్కర్లు నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు.గతంలో విద్యార్థులు గజ్జి, దురద వంటి చర్మ వ్యాధులతో బాధపడేవారని, ఇప్పుడు అలాంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారంటే దానికి కారణం పరిశుభ్రతేనని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరారు.వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, త్రాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వర్కర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో వర్కర్లు నరేష్, గోవిందు పాల్గొన్నారు.

## మఖ్తల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

-కాంగ్రెస్ 12 స్థానాల్లో గెలుపు, బిజెపి మూడు స్థానాలకు పరిమితం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మున్సిపల్ లో జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో మున్సిపాలిటీ ప్రజలు పట్టం కట్టారు. మఖ్తల్ మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా 6వ




వార్డు బిజెపి అభ్యర్థి మృతి చెందగా ఆ వార్డు ఎన్నిక వాయిదా పడడంతో 15 వార్డులకు ఎన్నికలు జరగాయి. మొదటి ఫలితం కాంగ్రెస్ 13వ వార్డు అభ్యర్థి సరిత విజయం సాధించడంతో అదే బాటలో 12 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ దంక మోగించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలో జరిగిన కౌంటింగ్ లో కాంగ్రెస్ 12 కౌన్సిలర్స్ గెలుపొందగా బిజెపి 3, బిఆర్ఎస్ జీరో తో ఖాతా కూడా ఓపెన్ చేయలేదు. మఖ్తల్ మున్సిపాలిటీలోని 1వ వార్డులో బిజెపి రాజశేఖర్ రెడ్డి 59 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కట్ట సురేష్ పై గెలుపొందారు. 2వ వార్డు అభ్యర్థి టప్ప కృష్ణయ్య (బీజేపీ) 73 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు పై గెలిచారు. 3వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మహేష్102 ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి జుట్ల శంకర్ పై గెలపొందారు. 4వ వార్డులో బిజెపి అభ్యర్థి కావలి నరసింహ బీఆర్ఎస్ అభ్యర్థిపై 384 విజయం,5వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి యం.వెంకటేష్ బిజెపి అభ్యర్థి తిరుపతయ్య పై విజయం, 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కలాల్ శ్రీవిద్య 142 ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి నవీద్ పాషా పై విజయం,8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి జట్ల అనిత 122 ఓట్లతో బిజెపి అభ్యర్థిపై విజయం సాధించారు. 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి సైవి రెడ్డి 321 ఓట్లతో బిజెపి అభ్యర్థి కావలి అనసూయమ్మ పై గెలుపొందారు. 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కర్రెం చెన్నమ్మ స్వతంత్ర అభ్యర్థి కర్రెం జయమ్మపై 38 ఓట్లతో విజయం సాధించారు. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నహేద బేగం బిజెపి అభ్యర్థి జయశ్రీ పై 66 ఓట్లతో గెలిచారు. 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి రహీం పటేల్ 308 ఓట్లతో బిజెపి అభ్యర్థి బాల్చెడ్ మల్లికార్జున్ పై విజయం సాధించారు. 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మఖ్తల్ సరిత బిజెపి అభ్యర్థి బాల్చేడ్ పావని పై 36 ఓట్లతో విజయం,14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి మానస బిజెపి అభ్యర్థి కావలి అనురాధ పై 113 ఓట్లతో గెలిచారు. 15 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కోళ్ల సంధ్య బిజెపి అభ్యర్థి శంతబాయి పై 374 ఓట్లతో విజయ కేతనం,16వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అల్కూరి పావని బిజెపి అభ్యర్థి కూల్పూర్ జయమ్మ పై 259 ఓట్లతో విజయంసిదించారు.

## అభివృద్ధికి అబద్ధాలకు మధ్యల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో

- ప్రజా తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనం
- మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం

కొల్లాపూర్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి పట్టణ పరిధిలో ఉన్న 19 మునిసిపల్ వార్డులు ఉండగా ఫిబ్రవరి 11వ తేదీన మున్సిపల్ ఎన్నికలు జరిగిన భాగములో 13వ తేదీన శుక్రవారం రోజు పీజీ కాలేజీ భవనంలో కొల్లాపూర్ మున్సిపల్ ఓటింగ్ లెక్కింపు జరిగినది, ఇందులో భాగంగా కొల్లాపూర్ మునిసిపాలిటీ కౌన్సిలర్లు గా 16 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలో బాబు జగజీవన్ రావు విగ్రహానికి మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాలలు సమర్పించి అక్కడినుండి అంబేద్కర్ విగ్రహం వరకు విజయవత్స ర్యాలీ. ర్యాలీలో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు,కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ప్రజలు స్పష్టమైన తీర్పు ప్రజా తీర్పు మా ప్రభుత్వ పాలనకు నిదర్శనం మునిసిపల్ ఎన్నికలలో





కాంగ్రెస్ విజయకేతనం. కొల్లాపూర్ ఫిబ్రవరి 13 మునిసిపల్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని ఈ ఫలితాలే ముఖ్యమంత్రి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం. మంత్రి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ. ఏ ఎన్నికలైనా విజయం కాంగ్రెస్దేనని మరోసారి రుజువయిందని వివరించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చూసి ప్రజలు మాకు పట్టం కట్టారు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కొల్లాపూర్ మునిసిపల్ అభివృద్ధి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని వివరించారు. అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాల్లోనూ గెలుచుకోవడం కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మొత్తం 19 వార్డులు కాగా అందులో కాంగ్రెస్ పార్టీ 16 స్థానాలను కైవసం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల తీర్పుని మంత్రి మాట్లాడారు, ప్రతిపక్షాలు చేస్తున్న మాపై చెడు ప్రచారాలను విమర్శలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారి తీర్పుతో ప్రతిపక్షాలకు మున్సిపల్ ఫలితాలలో ప్రజలు ప్రతిపక్ష పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని మంత్రి జూపల్లి వివరించారు. మార్చి నెలలో రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలోను కాంగ్రెస్ పార్టీకి ఇదే తీర్పు ప్రజలు ఇస్తారని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తం చేశారు.

## ఎల్ టి ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టు మండల పాఠశాలలకు సైన్స్ కిట్‌ల పంపిణీ

గట్టు ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి): ఎల్ టి ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్,శిక్షణ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గట్టు మండల పరిధిలో దత్తత తీసుకున్న 17 గ్రామాల్లోని 4 ఎం పి యు పి ఎస్,6 జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలకు సైన్స్ కిట్‌లు అందజేశారు.మొత్తం 10 పాఠశాలలకు ఈ సైన్స్ కిట్‌లను పంపిణీ చేయడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా వనరులు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.సైన్స్ కిట్‌లలోని పరికరాల సహాయంతో విద్యార్థులు స్వయంగా ప్రయోగాలు నిర్వహించి సైన్స్ పాఠ్యాంశాలను సులభంగా, స్పష్టంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతోంది.ప్రయోగాత్మక విధానంలో బోధన జరగడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందడమే కాకుండా పరిశీలన శక్తి,విశ్లేషణ సామర్థ్యం,సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల



యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా దత్తత గ్రామాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి విద్యా సహాయక కార్యక్రమాలను కొనసాగిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు వెల్లడించారు.

## కూలీల హక్కులను కాలరాసే విబీ గ్రామ జీ బిల్లును రద్దు చేయాలి

- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్




**హసన్‌పర్తి,ఫిబ్రవరి-13(ప్రజాజ్యోతి) :** ఉపాధి హామీ కూలీల హక్కులను హరించే విబీ గ్రామ జీ బిల్లు--2025ను తక్షణమే రద్దు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగునా ఉల్లంఘిస్తూ కూలీల హక్కులను కాలరాస్తున్నారని ఆయన ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. శుక్రవారం హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో పనిస్థలంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ, దేశంలో వామపక్షాలు, సామాజిక సంఘాల ఒత్తిడితో అమలులోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి పేదల పొట్టకొట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. పని హక్కును కల్పించిన చట్టాన్ని బలహీనపరచి విబీ గ్రామ జీ బిల్లు పేరుతో కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఐక్యంగా పోరాడి వాటిని రద్దు చేయించుకున్నట్టు, అదే స్ఫూర్తితో కూలీలు కూడా పోరాటం చేసి తమ పని హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా కోట్లాది కూలీల హక్కులను కాలరాస్తున్న పాలకులపై ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు.

## నీరుకుళ్ళ గ్రామంలో రైతులకు యూరియా 'కష్టాలు'



**ఆత్మకూరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో రైతులను యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. ఓటిపి సాకుతో రైతులను సొసైటీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నీరుకుళ్ళ గ్రామంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కొనుగోలుకు తప్పనిసరిగా అమలు చేస్తున్న ఓటిపి విధానం రైతులకు శాపంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ వద్దకు వెళ్లిన రైతులకు ఓటిపి రావడం లేదని చెప్పి అధికారులు యూరియా ఇవ్వకుండా పంపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రైతులు రోజుల తరబడి యూరియా కోసం పడిగాపులు కాస్తూ, పని మానుకుని సొసైటీ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వృద్ధ రైతులు, స్మార్ట్ ఫోన్ లేని వారు, నెట్‌వర్క్ సమస్యలు ఉన్న ప్రాంతాల రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. యూరియా సరఫరాలో జాప్యం వల్ల పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి రైతులకు యూరియా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

## నర్సంపేటలో నాటు సారాపై ఉక్కుపాదం..

### 800 లీటర్ల పానకం ధ్వంసం- ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** నాటు సారా తయారీ విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో, శుక్రవారం నల్లబెల్లి మండలంలోని నందిగామ, రేలకుంట, లెంకాలపల్లి గ్రామాలలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ .స్టేట్ టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా చేపట్టిన ఈ సోదాలలో, సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల చక్కెర పానకాన్ని అధికారులు ఘటనా స్థలంలోనే ధ్వంసం చేశారు. అలాగే, అక్రమంగా నిల్వ ఉంచిన 15 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులకు సంబంధించి నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ చందర్, స్టేట్ టాస్క్ ఫోర్స్ సిఐ నాగరాజు, ట్రైనీ ఎస్సై సురేష్ రెడ్డితో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. సారా తయారీ చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# లింగనిర్ధారణ నిరోధక చట్టం అమలుకు కృషి చేయాలి





**ఆత్మకూరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** లింగనిర్ధారణ నిరోధక చట్టం అమలుకు కృషి చేయాలని డాక్టర్ రూబీన తెలిపారు. శుక్రవారం దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లో ఆరోగ్య కార్యకర్తలకు లింగాధరిత హింస నివారణ, మహిళ రక్షణ చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెడికల్ ఆఫీసర్ డి మహేందర్ అధ్యక్షత న ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ రూబీన మాట్లాడుతూ.. సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్న లింగ వివక్ష కు గురి అవుతున్నారని, పురుష అధిక్యత గల సమాజంలో మహిళలకు, బాలికలకు లింగ వివక్షత తో కూడిన ఆచార కట్టుబాట్లతో అనేక రకాల హింసకు గురి అవుతున్నారని అన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాలలో గర్భిణీ మహిళాలపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది అన్నారు. మొదటి బిడ్డ ఆడ బిడ్డ పుట్టినప్పుడు రెండవ సారి పుట్టబోయేది బిడ్డ ఆడ, మగ అని తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేసుకుంటున్నారు. అది చట్ట రీత్యా నేరం అనేది వారికి తెలియజేయాలి అన్నారు. కార్యక్రమ సమన్వయ కర్త అడ్వకేట్ సత్యనారాయణ మాట్లాడుతూ.. స్కానింగ్ కేంద్రాలు, డబ్బులకు ఆశపడి వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి ఆడపిల్ల అని తెలిస్తే అబార్షనులు చేయించుకుంటున్నారు. లింగ నిర్ధారణ ఎంపికకు సంబంధించిన సదుపాయాల గురించి ఏ రూపంలో అయినా వ్యాపార ప్రకటనలు సమాచారం జారీ చేసిన ఎటువంటి లింగ నిర్ధారణ ప్రకటనలు ప్రచురించిన పంపిణీ చేసిన మూడు సంవత్సరాల జైలు, పదివేల వరకు జరిమానా విధించవచ్చు. లింగ నిర్ధారణ మరియు ఎంపికకు సహకరించిన సేవలందించిన స్కానింగ్ సెంటర్ యజమానులకు ఉద్యోగులకు మొదటిసారి నేరానికి మూడు నెలల వరకు జైలు పదివేల వరకు జరిమానా రెండవ సారి నేరానికి ఐదేళ్లు వరకు జైలు 50 వేల రూపాయల జరిమానా విధించవచ్చు. నేరాలకు డాక్టర్ల రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చు కోర్టులో నేరం రుజువైతే మొదటిసారి నేరానికి ఐదు సంవత్సరాల పాటు రెండవ సారి నేరానికి శాశ్వతంగా రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చు. చట్టం అనుమతించిన కారణాల కోసం కాకుండా లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వ్యక్తులు వృత్తి నిపుణులు వైద్యులకు మొదటిసారి నేరానికి మూడు సంవత్సరాల జైలు 50 వేల జరిమానా రెండవ సారి నేరానికి ఐదు సంవత్సరాల జైలు లక్ష రూపాయలు జరిమానా విధిస్తారు. సర్వోదయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కవిరాజు మాట్లాడుతూ.. 15 సంవత్సరాలనుండి హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా వారి హక్కుల కోసం, సంక్షేమానికి కృషి చేస్తోంది అన్నారు. వివక్ష లేని సమాజం మహిళ లకు కావాలని, కుటుంబం నుండే మగ పిల్లలకు ఆడపిల్లలకు తేడా ఏ విషయం లోను చూపించకూడదని, సమాన హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్పన మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలు మరియు బాలికల సంరక్షణ మరియు రక్షణ కోసం అవగాహనా మరియు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్వో దయ సంస్థ సేవలు అభినందనియం అని, శిక్షణలో పాల్గొన్న వారు గ్రామాలలో తెలియజేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమోదరావు సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ గ్రామాల నుంచి ఎ ఏన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు, సర్వోదయ సంస్థ ఆత్మకూరు ఫీల్డ్ కో ఆర్డినేటర్ రవీందర్, సుహాసిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ



**శాయంపేట ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లీటర్స్ వీక్ కార్యక్రమం సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్బిఐ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జన్ను మహేందర్ పాల్గొని జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బీసీ కాలనీ నుండి బస్టాండ్ కూడలి వద్దకు చేరుకొని మానవహారంగా ఉండి సైబర్ నేరాల పట్ల మరియు కేవైసీ పట్ల నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయగా డిస్టిక్ మేనేజర్ జన్ను మహేందర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన ఫైనాన్షియల్ వీక్ లో భాగంగా ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా కేవైసీ అప్డేట్ చేసుకోవాలి అన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకు విపరీతంగా జరుగుతున్నాయి,ఇందులో ముఖ్యంగా చదువుకునే యువకులు, విద్యార్థులు బలైపోతున్నారు. దానికి కారణం స్మార్ట్ ఫోన్ వినియోగం ఎక్కువ వాడడం, అందులో ఆన్లైన్ గేమ్స్ ఆడడం, మనీ యాప్ లలో లోన్లు తీసుకోవడం తిరిగి చెల్లించకపోవడం, మరియు మనీ యాప్స్ ఏజెంట్లు మితిమీరిన వేధింపులు విద్యార్థుల బలిదానాలకు కారణమవుతున్నాయని అన్నారు, అంతేకాకుండా ఉచితంగా బహుమతులు వస్తున్నాయని, లేదా డబ్బులు వస్తాయని గుర్తు తెలియని లింకులను ఓపెన్ చేయడం కూడా సైబర్ నేరాలకు అవకాశం ఇచ్చిన వారం అవుతామని అన్నారు. అంతేకాకుండా డిజిటల్ అరెస్టులకు భయపడవద్దని అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని అన్నారు. ఒకవేళ సైబర్ నేరాలకు గనుక గురైనట్లయితే తక్షణమే 1930 నెంబర్ కి ఫోన్ చేసి సంబంధిత సమాచారాన్ని తెలిపితే మనకు రక్షణ కల్పించే విధంగా సహాయపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మారపల్లి క్రాంతి కుమార్, ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ మదన్ గోపాల్ మారపల్లి రవీందర్, చింతల రవిపాల్, ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్ , మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, విద్యార్థిని విద్యార్థులు, మరియు వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ విడ్స్ కౌన్సిలర్స్ విజయ్, వెంకటేష్, సౌమ్య, శ్రీకాంత్, దివ్య, మేరీ, కిరణ్,మోగ్గం సుమన్, మారపెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 30 యేండ్ల రైతుల కల సహకారమైన వేళ

- అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు
- 30 సంవత్సరాల నుండి మూతపడ్డ కాలువ
- రాయకుంట చెరువుకు జలకళ
- 14 వందల ఎకరాల ఆయకట్టు రైతులకు పంట సాగు చేసుకునే అవకాశం
- రైతాంగం సంక్షేమం కోసం సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు పట్టుదలతో రైతుల ఆనందం





**ఆత్మకూరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** రాయకుంట చెరువుకు వర్షం మరియు పెద్ద చెరువు నుండి నీరు వచ్చే కాలువ 30 ఏళ్లుగా మూతపడడంతో ఆయకట్టు రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి మనసు చెలించిన సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు రాత్రింబవళ్లు కష్టపడి అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేసి ఆత్మకూరు పెద్ద చెరువు నుంచి నీటిని విడుదల చేశారు. శుక్రవారం పెద్ద చెరువు నుంచి రాయకుంటకు వచ్చే ప్రధాన కాలువను పేరుకపోయిన చెత్తాచెదారాన్ని, చెట్లను తొలగించి పెద్ద చెరువు నుండి ఊరు వరకు కాలువను తీసి ఊరు మధ్య కాలువ కలిపారు. ఉదయం రైతులతో కలిసి ఆత్మకూరు పెద్ద చెరువు తూం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి రైతుల కోసం తూము తెరిచి నీటిని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాయకుండా చెరువు గత 30 సంవత్సరాల నుంచి పెద్ద చెరువు కాలువ నుండి వచ్చే నీరు రాకపోవడంతో ఆయకట్టు రైతులు అవస్థలు పడుతున్నారు. రైతులు తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే రైతాంగ సంక్షేమ దృష్టిలో పెట్టుకొని వెంటనే కాలువను మరమ్మతులు చేయించి తూము ద్వారా రాయకుండా చర్లకు నీటిని విడుదల చేశామన్నారు. దీనితో ఆయకట్ట రైతులు రబీ పంటను సాగు చేసుకోవచ్చని రైతుల ఆనందం కోసం ఏమైనా చేస్తామన్నారు. గెలిచిన వెంటనే రైతాంగానికి ఇచ్చిన హామీని నెరవేర్చమని అలాగే ఆత్మకూరును ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అండదండలతో ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయములో రైతులకు ప్రజలకు మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించి అండగా నిలుస్తున్నామన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఎవరికి ఏ ఇబ్బందులు ఉన్నా ఏ అవసరం ఉన్నా మా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. ఇప్పటికే జాతీయ రహదారిపై సంవత్సర కాలం నుంచి వెలగని విద్యుత్ దీపాలను కొత్త విద్యుత్ దీపాలను అమర్చి వెలిగిస్తున్నామన్నారు. ఆత్మకూరు గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**శాయంపేట ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. ఈనెల 15 న ఆదివారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ ప్రథమ రుద్రాభిషేకం ఆరు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అభిషేకాలు పూజలు నిర్వహిస్తామని రాత్రి 9:30 లకు శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తామని రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ శివపార్వతుల పంచలోహ విగ్రహాల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## కాట్ర పెల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాశ్యతపై ప్రజలకు అవగాహన



**రాయపర్తి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామములో శుక్రవారం గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి అధ్యక్షతన స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ రాయపర్తి శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నేపథ్యంలో గ్రామ ప్రజలకు సైబర్ భద్రతపై రాయపర్తి బ్రాంచ్ మేనేజర్ అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఓటిపి, ఏటీఎం పిన్, సి వి వి నంబర్లు ఎవరితోనూ పంచుకోవద్దు అని అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దు అని కేవైసి అప్‌డేట్ పేరుతో వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దు అని బ్యాంక్ అధికారులు ఏప్పుడు కూడా వ్యక్తిగత వివరాలు ఫోన్ ద్వారా అడగరు అన్నారు.తెలియని యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దు అన్నారు.

**మన జాగ్రత్తే మన భద్రత :** డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తత అత్యంత ముఖ్యం అని తెలిపారు. గ్రామంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు.

## ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- గ్రామ సర్పంచ్ రాపాక పద్మా బ్రహ్మాచారి



**రాయపర్తి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోనీ 8వ వార్డులో మురికి కాలువలో చెట్లు పెరిగి పూర్తిగా మట్టితో నిండిపోయి ఉండగా గ్రామ సర్పంచి రాపాక పద్మ బ్రహ్మాచారి శుక్రవారం అక్కడి సమస్యను పరిశీలించి మురికి కాలువలో ఉన్న చెట్లను మరియు మట్టిని తీయించి పరిశుభ్రతను మెరుగుపరచడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ పరిశుద్ధ రహిత గ్రామంగా కాట్రపల్లి నీ తీర్చిదిద్దడం తన లక్ష్యం అన్నారు.

# శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**ఉత్సవ ప్రత్యేక అధికారి రాముల సునీత,ఈవో డి. అనిల్ కుమార్**

**హనుమకొండ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 14వ తేదీ శనివారం నుండి వైభవంగా నిర్వహించ నున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి డి. అనిల్ కుమార్, ఉత్సవ ప్రత్యేక అధికారి రాముల సునీత తెలిపారు.ఫిబ్రవరి 14 (శనివారం) ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం ఉత్తిష్ట గణపతికి పంచామృతాభిషేకం, రుద్రేశ్వరునికి రుద్రాభిషేకం, ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠాపన, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విక్కరణం, పంచపాలిక పూజలు, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలునిర్వహించబడతాయి. ఉదయం 11 గంటలకు యాగశాలలో అగ్ని ప్రతిష్ఠాపన, గణపతి, నవగ్రహ, రుద్రహోమం, 18 అధ్యాయాలతో మహా చండీ హోమం జరుగుతుంది. సాయంత్రం భజనలు, తీర్థప్రసాద వినియోగం నిర్వహించబడుతుంది. ఫిబ్రవరి 15 ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 3.30 గంటలకు సుప్రభాత సేవ, 4 గంటలకు బ్రాహ్మీ ముహూర్తంలో పాశుపత ఏకవార రుద్రాభిషేకం, చండీ హోమం జరుగుతుంది. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించబడతాయి. సాయంత్రం 5.45 గంటలకు ఉత్తరాషాఢ నక్షత్ర యుక్త సింహలగ్న సుముహూర్తంలో స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించబడుతుంది. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలపూజ, 111 రుద్రాలతో మహా రుద్రాభిషేకం జరుగుతుంది.తదుపరి రోజుల్లో నాగవెల్లి సదస్యం, మహా అన్నదానం, వేద పండితుల ఆధ్వర్యంలో లింగోద్భవ కాలపూజ, క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ఆకు పూజ, ఐదు రోజులపాటు మహా రుద్రయాగం పూర్ణాహుతి కార్యక్రమాలునిర్వహించబడతాయిఈ ఏర్పాట్లను దేవాదాయ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, ఆలయ అర్చకులు, సేవాసమితి సభ్యులతో కలిసి ఈవో డి. అనిల్ కుమార్ పరిశీలించారు.భక్తులు లింగోద్భవ పూజకు రూ.116, చండీ హోమానికి రూ.1116, కళ్యాణోత్సవానికి రూ.3116 చెల్లించి రసీదు పొందవచ్చని ఈవో తెలిపారు.

## గుండెపోటుతో ఉపాధి కూలి మృతి

తుంగతుర్తి, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి): గుండెపోటుతో ఉపాధి హామీకులి మృతి చెందిన సంఘటన మండల



పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పగిడోజు రంగయ్య(67) రోజు వారి మాదిరిగానే గ్రామ సమీపంలోని గుట్ట పక్కన కెనాల్ దగ్గర ఉపాధి హామీ పనులకు వెళ్ళాడు, పనులు చేస్తుండగా గుండెపోటుకు గురై రంగయ్య ఆకస్మికంగా కింద పడిపోయాడు. అప్రమత్తమైన తోటి కూలీలు సిపిఆర్ చేసిన అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య,ముగ్గురు కుమారులు ఉన్నారు.

## దేవరకొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

ఈ విజయం ప్రజలదే :ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ , ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో దేవరకొండ మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలను సాధించి కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నేనావత్



బాలునాయక్ ని శాలువాతో సత్కరించి విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేవరకొండ పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించడం వంటి అంశాలే కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ఎమ్మెల్యే బాలునాయక్ నాయకత్వంలో ప్రజల విశ్వాసం మరింత బలపడిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ..., దేవరకొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మరింత కృషి చేస్తామని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారదర్శక పరిపాలన కోసం నిబద్ధతతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ విజయం ప్రజలదేనని, ప్రతి కార్యకర్త శ్రమ ఫలితమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన శివాలయంలో ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో శుక్రవారం 23 వ వార్షిక బ్రహ్మోత్సవాలు, జాతర కార్యక్రమాలు



ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పూజా కార్యక్రమాల నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. గణపతి పూజ, జండా పూజ, రుద్రాభిషేకం, అఖండ దీపారాధన, కలశ పూజ, గోమాత పూజ తో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు పాలకూర సతీష్ గౌడ్ శ్యామల దంపతులు, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు పాలకూరల గిరి, పాలకూర యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి సూరపల్లి జవహర్, ఉపాధ్యక్షులు పట్నం రాములు, సుర్గంటి జనార్దన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి గొల్లూరి శ్రీశైలం సాగర్, సభ్యులు పాలకూర వెంకటేష్, బద్దం లింగస్వామి, రవి, జయ సూర్య, ఆలయ పూజారి రాజమౌళి, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కుమ్మరి వీధిలోని శివాలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



చండూరు ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి): చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో జరిగిన పోరులో ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు 471 ఓట్ల భారీ మెజార్టీ తో బిజెపి అభ్యర్థి పై గెలుపొందిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కోడి శ్రీనివాసులు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో అబ్బరబోయిన రవి, మోగుదాల శేఖర్, కల్లెట్ల శంకర్ పాల్గొన్నారు.

## చిన్నతనం నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

సర్పంచ్ మల్లె పాక సాయి బాబా

తుంగతుర్తి, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి): విద్యార్థులు చిన్న తనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవడం తో పాటు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచు కోవాలని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం వేడుకలలో పాల్గొని మాట్లాడారు, ప్రతి విద్యార్థి కృషి పట్టుదల క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని రాబోవు కాలంలో విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పింది మంచిగా విని చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండి ఉపాధ్యాయులు చెప్పే బోధనను శ్రద్ధగా విని కష్టపడి ఇష్టంతో చదవాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వేషధారణ తో మెయిన్ రోడ్డుపై కార్ల కాన్వాయ్ తో సందడి చేసి అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేషధారణతో తరగతి గదిలోకి ప్రవేశించి చక్కగా విద్యాబోధన చేశారు, వీరి వేషాధారణ పలువురిని ఆకట్టుకుంది పాఠశాల ప్రిన్సిపాల్ గా కే సాత్విక, కరస్పాండెంట్గా ఎం యశ్వంత్, ప్రెసిడెంట్ గా డి, యశ్విత, వైస్ ప్రెసిడెంట్ గా ఏ అశ్విని, ప్రధానమంత్రిగా ఆర్ నాగేంద్ర, ముఖ్యమంత్రిగా జి కార్తీక్, ఉప ముఖ్యమంత్రిగా కే గణేష్, వైద్య శాఖ మంత్రిగా జి శ్వేతా శ్రీ, ఐటీ మినిస్టర్ గా పి విజిత, అడవి శాఖ మంత్రిగా వి వెలుగు శ్రీ, ఎంపీగా సిద్ధార్థ, ఎమ్మెల్యేగా రోహన్, కలెక్టర్గా ఎండిషా ఆలం, డీఈవోగా బి జెస్సికా, ఎంఈఓ గా సాయి శ్రీ, డాక్టర్ గా సాయి చరణ్, ఉప్పుల సాయి శ్రీ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య, డైరెక్టర్స్ గోపాల్, ఎండి నజీర్, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, ఈరోజీ, రమేష్, అనిత, సునీత, సరిత, రాధా, మున్ని, స్వప్న, మాధవి తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



## మోత్కూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘన విజయం

12 వార్డుల్లో 8 స్థానాలు కైవసం.. బీఆర్ఎస్‌కు 3, స్వతంత్రులకు 1

మోత్కూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎన్నికల ఫలితాలు వెలువడగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించింది. మొత్తం 12 వార్డుల్లో కాంగ్రెస్ 8 స్థానాలు గెలుచుకోగా, బీఆర్ఎస్ 3 స్థానాలు దక్కించుకుంది.

ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ఫలితాల అనంతరం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటూ పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతుగా కాంగ్రెస్‌కు పట్టం కట్టినట్లు నాయకులు తెలిపారు. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, కాలనీల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారిస్తామని గెలిచిన అభ్యర్థులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా గెలిచిన తమ అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. స్వతంత్ర అభ్యర్థి మొగుళ్ళ అనురాధ విజయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తానికి మోత్కూరు మున్సిపాలిటీలో ఈసారి ఎన్నికలు రాజకీయంగా ఆసక్తికరంగా మారగా, కాంగ్రెస్ స్పష్టమైన మెజార్టీతో పట్టం కట్టించుకుంది.




వార్డువారీగా గెలిచిన అభ్యర్థులు:

1వ వార్డు – పల్లెర్ల వెంకన్న (కాంగ్రెస్)
2వ వార్డు – కుర్మిళ్ల ప్రమీల (కాంగ్రెస్)
3వ వార్డు – సుల్తాన్ స్వామి (బీఆర్ఎస్)
4వ వార్డు – కొండ శోభ (బీఆర్ఎస్)
5వ వార్డు – మొగుళ్ళ అనురాధ (స్వతంత్ర)
6వ వార్డు – గద్దం స్వప్న (కాంగ్రెస్)
7వ వార్డు – గనగాని శైలజ (కాంగ్రెస్)
8వ వార్డు – పన్నాల శ్రీవిద్య (కాంగ్రెస్)
9వ వార్డు – బీసు శ్రీకాంత్ గౌడ్ (కాంగ్రెస్)
10వ వార్డు – నల్ల మధు యాదవ్ (బీఆర్ఎస్)
11వ వార్డు – కారుపోతుల వెంకన్న (కాంగ్రెస్)
12వ వార్డు – మెంట రమణ (కాంగ్రెస్)

## ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు

పీఏ పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి): పీఏ పల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామంలో శుక్రవారం రోజున ఎంపీడీవో చంద్రమౌళి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ






పథకాలు ఎలా జరుగుతున్నాయో గ్రామ సర్పంచి బొమ్మ వెంకటేష్ యాదవ్ ని అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు అంగన్వాడి కేంద్రాలను, హరితహారం మరియు హైస్కూలను సందర్శించి పలు సూచనలు చేశారు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు కావాల్సిన పోషకాలు ఆహార నియమాలు పాటించాలని సూచించారు అలాగే హరితర పథకం ఎలా జరుగుతుందో పర్యవేక్షించారు ఇటీవలే ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన అధికారాలను గ్రామ సర్పంచులకే అప్పగించడం సంతోషిదాయకమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ విష్ణు, ఉపసర్పంచి వెంకటమ్మ ,ఫీల్డ్ అసిస్టెంట్ దాస్రు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్ వన్ సైడ్..!

మిర్యాలగూడ మున్సిపాలిటీ 'హస్త'గతం



## 48 వార్డులకు గాను 31 స్థానాల్లో జయకేతనం,

## బి ఆర్ ఎస్ 14, బిజెపి 1,ఇతరులు 2 స్థానాల్లో విజయం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 13,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి వార్ వన్ సైడ్ అయ్యింది. శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు లో ఫలితాలు అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చాయి. జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ ఫలితాలను వెల్లడించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులు ఉండగా, అందులో 31 వార్డులను కాంగ్రెస్ హస్త గతం చేసుకుంది. 14 వార్డులలో బిఆర్ఎస్, ఒక స్థానంలో బిజెపి, ఏఐఎఫ్ బి నుంచి ఒకరు, స్వతంత్రులుగా ఒకరు గెలుపొందారు. వార్డుల వారీగా ఫలితాలు, మెజారిటీ ఈ విధంగా ఉంది. 1వ, వార్డ్ గద్దం దీపిక ( బి ఆర్ ఎస్ )220 ఓట్ల మెజార్టీ, 2వ, వార్డ్ గుడిసె జానకమ్మ (బి ఆర్ ఎస్)45 ఓట్ల మెజార్టీ, 3వ, వార్డ్ బంటు పద్మ ( కాంగ్రెస్ )115 మెజార్టీ, 4వ,వార్డ్ పుట్టపాక శీను (ఏ ఐ ఎఫ్ బి ) 31 మెజార్టీ, 5వ,వార్డ్ లావూరి అరుణ (బి ఆర్ ఎస్ )55మెజార్టీ, 6వ,వార్డ్ ఆడోతు అశోక్ ( కాంగ్రెస్ )167 మెజార్టీ, 7వ,వార్డ్ సందేశి రజిని (బి ఆర్ ఎస్ )676 మెజార్టీ, 8వ వార్డ్ ఆంగోతు చక్రపాణి ( కాంగ్రెస్ )247 ఓట్ల మెజార్టీ,9వ, వార్డ్ అవుట శ్రీనివాస్ ( కాంగ్రెస్ )287 ఓట్ల మెజార్టీ,10వ, వార్డ్ తిరుమలగిరి గీత (కాంగ్రెస్ )171 ఓట్ల మెజార్టీ,11వ, వార్డ్ మర్రి అంజిబాబు( బి ఆర్ ఎస్ )35 ఓట్ల మెజార్టీ, 12వ, వార్డ్ దీరావత్ స్వర్ణ ( కాంగ్రెస్ )285 ఓట్ల మెజార్టీ,13వ, వార్డ్ తిరుమలగిరినాగేందర్(బి ఆర్ ఎస్ )608 ఓట్ల మెజార్టీ,14వ,వార్డ్ వడ్డేపల్లి శ్రీను (బి ఆర్ ఎస్ )69 ఓట్ల మెజార్టీ, 15వ, వార్డ్ ఆర్కె శ్రీజ ( కాంగ్రెస్ ) 92 ఓట్ల మెజార్టీ,16వ, వార్డ్ జన్నపాల సునీత (బి ఆర్ ఎస్ )40 ఓట్ల మెజార్టీ, 17వ, వార్డ్ నూకల కవిత ( కాంగ్రెస్ )242 ఓట్ల మెజార్టీ, 18వ,వార్డ్ బూడిద సైదులు ( కాంగ్రెస్ )1 ఓటు మెజార్టీ, 19వ, వార్డ్ ఎర్రమళ్ళ దినేష్ (బి ఆర్ ఎస్ )753 ఓట్ల మెజార్టీ, 20 వ,వార్డ్ దేశిడి శ్రీలేఖ ( కాంగ్రెస్ )435 ఓట్ల మెజార్టీ,21వ, వార్డ్ వెలుగు ఇందిర ( బీజేపీ ) 327 ఓట్ల మెజార్టీ, 22వ వార్డ్ పద్మశెట్టి లక్ష్మి ( బి ఆర్ ఎస్ )127 ఓట్ల మెజార్టీ, 23వ, వార్డ్ ఎండి ఇలియాస్ (బి ఆర్ ఎస్ )674 ఓట్ల మెజార్టీ, 24వ,వార్డ్ తిరంశెట్టి సీత (బి ఆర్ ఎస్)327 ఓట్ల మెజార్టీ ,25వ వార్డ్ ఆడోత్ మనోజ్ ( కాంగ్రెస్ )399 ఓట్ల మెజార్టీ, 26వ,వార్డ్ పొదిల నిక్షిత్ ( ఇండిపెండెంట్ )118 ఓట్ల మెజార్టీ , 27వ, వార్డ్ గొట్టెముక్కుల ఝాన్సీ ( కాంగ్రెస్ )317 ఓట్ల మెజార్టీ,28వ, వార్డ్ గంగుల బిక్షం ( బి ఆర్ ఎస్ )641 ఓట్ల మెజార్టీ, 29వ,వార్డ్ షేక్ జావీద్ ( కాంగ్రెస్ )1113 ఓట్ల మెజార్టీ,30వ,వార్డ్ ఆలగడప విజయ కుమారి ( కాంగ్రెస్ )152 ఓట్ల మెజార్టీ,31వ వార్డ్ చిలుకూరి సుధా ( కాంగ్రెస్ )489 ఓట్ల మెజార్టీ,32వ వార్డ్ మహమ్మద్ హమీదుద్దీన్ ( కాంగ్రెస్ )173 ఓట్ల మెజార్టీ,33వ, వార్డ్ షేక్ సాహేర బేగం ( కాంగ్రెస్) 58 ఓట్ల మెజార్టీ,34వ, వార్డ్ దైద స్వప్న ( కాంగ్రెస్ )190 ఓట్ల మెజార్టీ,35వ,వార్డ్ దైద సోంసుందర్( కాంగ్రెస్ ) 399 ఓట్ల మెజార్టీ, 36వ, వార్డ్ షేక్ ఆరీఫా అబ్దుల్లా ( కాంగ్రెస్ )339 ఓట్ల మెజార్టీ, 37వ వార్డ్ పెద్ది శ్రీనివాస్ (బి ఆర్ ఎస్ )28 ఓట్ల మెజార్టీ, 38వ వార్డ్ కోడిరెక్క భవాని ( కాంగ్రెస్ )367 ఓట్ల మెజార్టీ,39వ,వార్డ్ మహమ్మద్ అబ్దుల్ సలీం ( కాంగ్రెస్ )509 ఓట్ల మెజార్టీ,40వ, వార్డ్ మిట్టపల్లి శ్రీదేవి ( కాంగ్రెస్ )39 ఓట్ల మెజార్టీ,41వ,వార్డ్ గుడిపాటి శిరీష ( కాంగ్రెస్ )763 ఓట్ల మెజార్టీ,42వ, వార్డ్ సోమగాని చంద్రకళ ( కాంగ్రెస్ )14 ఓట్ల మెజార్టీ,43వ,వార్డ్ మహమ్మద్ షభానాబేగం ( కాంగ్రెస్)416 ఓట్ల మెజార్టీ,44వ, వార్డ్ మలగం రమేష్ ( కాంగ్రెస్ )535 ఓట్ల మెజార్టీ,45వ, వార్డ్ బంటు వెంకటేశ్వర్లు ( కాంగ్రెస్ ) 742 ఓట్ల మెజార్టీ,46వ, వార్డ్ బంటు శ్రీను ( కాంగ్రెస్ ) 448 ఓట్ల మెజార్టీ 47వ, వార్డ్ ఫరూఖ్ మహమ్మద్ ( కాంగ్రెస్ ) 542 ఓట్ల మెజార్టీ, 48వ, వార్డ్ పందిరి అనిత ( కాంగ్రెస్ )604 ఓట్ల మెజార్టీ తో గెలుపొందినట్లు అధికారులు వెల్లడించారు. గెలుపొందిన అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తల రాకతో ఆయా పార్టీ కార్యాలయాలు కోలాహలంగా మారాయి. గెలుపొందిన విజేతలకు అభినంద నలు వెల్లువెత్తాయి.







# పీసీసీని కలిసిన కాంగ్రెస్ విజేతలు



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13** నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపల్ రెండో విడత సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ ల ఆధ్వర్యంలో పీసీసీ ని నూతన కౌన్సిలర్ సభ్యులు కలిశారు. విజయం సాధించిన కౌన్సిలర్ లకు పీసీసీ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ని నమ్మి విజయం అందించిన భీంగల్ పట్టణ ప్రజలకు పీసీసీ ధన్యవాదములు తెలిపారు. పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఈ సందర్భంగా పీసీసీ పేర్కొన్నారు. నూతన కౌన్సిలర్లు సంటి లత, ఆరెపల్లి శ్రీజ, పర్శ కుశలత, తోట సతీష్, బోదిరే నాగమణి, అంజుమ్ అలీ, సందీప్, సంగ్యా నాయక్ లతో పాటు పార్టీ మండల అధ్యక్షులు బోదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు నర్సయ్య తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 22న గురుకుల ప్రవేశ పరీక్ష

– ఆన్లైన్లో అప్లై చేసుకున్న ప్రతిఒక్కరూ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి

– గురుకులాల డిసిఓ విజయ లలిత వెల్లడి



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 13** 2026 - 2027 సంవత్సరానికి గాను ప్రభుత్వ గురుకులాలో 5 వ తరగతి ప్రవేశాలు మరియు ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన బ్యాక్ లాగ్ సీట్ల కొరకై జరుపబడే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ -ఫిబ్రవరి 22 తారీకు ఆదివారం రోజున 2026 నిర్వహించడం జరుగుతుందని నిజామాబాద్ జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులల పాఠశాలల డి సి ఓ శ్రీమతి విజయలలిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ గురుకులాలలో ప్రవేశాల కొరకై నిజామాబాద్ జిల్లాలోని 23 కేంద్రాలలో మొత్తం 8901 విద్యార్థులు పరీక్షకు హాజరు కాబోతున్నారని, తేదీ 22.02.26న ఆదివారం రోజున 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుందని వెల్లడించారు, ఈ పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు తేదీ 12.02.2026 నుండి తేదీ 22.02.2026న ఉదయం 9 గంటల వరకు కూడా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగ 492 కేంద్రాలలో పరీక్ష నిర్వహించడానికి 492 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లను మరియు 47 మంది రెగ్యులర్ స్టాఫ్ ను రూట్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని ఆమె వివరించారు. పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థులు వెబ్సైట్ నుండి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని సంబంధిత పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని విజయలలిత సూచించడం జరిగింది. ఆమె వెంట కల్పన, నవనీత, తదితరులు ఉన్నారు.

### గంగారం తాండ గ్రామపంచాయతీ

# పరిధిలో గ్రామసభ నిర్వహించిన సర్పంచ్



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి.13** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించారు సర్పంచ్ సంగీత దిలీప్ ఆధ్వర్యంలో గ్రామసభ సమావేశం ఘనంగా నిర్వహించారు. గ్రామసభల్లో గ్రామ అభివృద్ధి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు ముఖ్యంగా గ్రామములో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రతి వార్డులో మినీ ట్యాంకులు ఏర్పాటు చేసి సమార్థవంతంగా నీటి సరఫరా చేయాలని నిర్ణయించారు. అలాగే ప్రతి వార్డులో ఉన్న మురికి కాలువను శుభ్రపరచి. పరిశుద్ధాన్ని మెరుగుపరచాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఎడ్ల అంగడి బజార్ కొరకు మాట్లాడమైంది ఎడ్ల అంగడి బజారును పోనీవద్దని గ్రామస్తులు తీర్మానించారు ఉపాధి హామీ అవకాశాలు పెంపు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కూడా గ్రామసభలో చర్చించడం అయింది గ్రామ ప్రజలు సూచనలు అభిప్రాయాలను సర్పంచ్ సంగీత దిలీప్ ఆత్మీయంగా విన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ సింగోటం కరోబార్ శ్రీను ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ గణేష్ బాబూలాల్. గూగుల్ త్ సుధారాణి. రాథోడ్ మమత. జరుపుల బుజ్జి గ్రామ కమిటీ మెంబర్లు తాజుద్దీన్ పాషా హబీబు. పాశం చిన నర్సింలు. అనిల్ బాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రోడ్డుపై ధర్నా నిర్వహించిన జర్నలిస్టులు



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి శుక్రవారం మున్సిపాలిటీ కౌంటింగ్ వద్ద జర్నలిస్టులకు ఎలాంటి సౌకర్యాలు లేనందున, జర్నలిస్టులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల నుంచి మీడియాను బయటకు పంపించిన పోలీస్ అధికారులు. మీడియా పాయింట్లు, డిపిఆర్ఓ ను, రిటైరింగ్ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని జర్నలిస్టులు కోరారు.

# మంజీరా నదిలో అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

– ఉదయం తనిఖీల్లో రెండు ట్రాక్టర్లు, ఒక బొలెరో సీజ్

– సబ్ కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ దాడులు – అనుమతి పత్రాలు లేకపోవడంతో వాహనాల స్వాధీనం



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13** డోంగ్లి-- పోతంగల్ మండలాల పరిధిలోని మంజీరా ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాపై రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశాలు మేరకు 13-02-2026 ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో పోతంగల్ మండలం కొడిచీర గ్రామ శివారులో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మంజీరా ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు మరియు ఒక బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో వాహనదారుల వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సంబంధిత ట్రాక్టర్లు మరియు బొలెరో వాహనాన్ని అధికారులు సీజ్ చేశారు. అనంతరం వాటిని సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సేఫ్ కస్టడీ కొరకు ఉంచినట్లు అధికారులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డోంగ్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా హెచ్చరించారు.

# బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఘన విజయం

– 12లో 10 వార్డుల్లో గెలుపు సంబరాల్లో పార్టీ శ్రేణులు







**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13** బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 12 వార్డులకు గాను 10 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నింపింది. ఫలితాలు వెలువడగానే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తోట లక్ష్మీ కాంతారావును, కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్‌ను భారీ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ గెలుపొందిన కౌన్సిలర్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి ఇంతటి విజయాన్ని అందించిన బిచ్కుంద ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పుతో తన బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. 1వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన సాధారణ కార్యకర్త గోనె గంగారాం గారి భార్య గోనె హన్మవ్వ విజయం ప్రత్యేక సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈ ఫలితాలు ప్రజా ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ప్రతీక అని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో బిచ్కుంద మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, గెలుపొందిన అభ్యర్థులు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

### జాతీయ స్థాయి సైన్స్ సెమినార్‌లో

# చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న ప్రవీణ్ కుమార్ జాతీయ స్థాయిలో గొప్ప గౌరవాన్ని అందుకున్నారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ(ఎం ఏ ఎన్ యు), సిటిఏ , బీదర్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 4న ఆన్లైన్ లో నిర్వహించిన “ఆర్టిఫికల్ ఇంటలిజెన్స్ అండ్ ద ఫ్యూచర్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ అనే జాతీయ సదస్సులో ఆయన ఆన్‌లైన్ లో పేపర్ ప్రెజెంటేషన్ చేశారు. ఈ సదస్సులో ప్రవీణ్ కుమార్ పరిశోధనా పత్రం విద్యారంగ భవిష్యత్తుపై, ముఖ్యంగా ఉపాధ్యాయ శిక్షణలో కృత్రిమ మేధస్సు పాత్రపై విలువైన ఆలోచనలను ప్రస్తావించడంతో, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల నుంచి విశేష ప్రశంసలు లభించాయి. ఆయన ప్రదర్శన సదస్సు చర్చలకు గణనీయమైన విలువను జోడించిందని, శాస్త్రీయ వేదికపై మేధో చర్చలను మరింత బలోపేతం చేసిందని నిర్వాహకులు కొనియాడారు. ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్ కలాం యూనివర్సిటీ తరపున ప్రవీణ్ కుమార్ గారికి ప్రశంస పత్రం అందజేశారు. అంతేకాక, ఆయన సేవలను భవిష్యత్తులోనూ వినియోగించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని, రాబోయే జాతీయ సదస్సులు మరియు అకడమిక్ సహకార కార్యక్రమాల్లో కూడా ఆయన భాగస్వామ్యం కావాలని నిర్వాహకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ పరిశోధనా పత్రం యూనివర్సిటీ అధికారిక ప్రచురణలో ముద్రించబడనుందని తెలియజేయడం విశేషం. ఇది ఆయన శాస్త్రీయ ప్రతిభకు, ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న నిబద్ధతకు, విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న సేవలకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

### సీఎం కప్‌లో రాష్ట్రస్థాయి

# ఎంపిక ఆర్ఆర్ స్కూల్ విద్యార్థిని

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 13. (ప్రజాజ్యోతి)** సీఎం కప్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో కామారెడ్డి అసెంబ్లీ మహిళల జట్టు విన్నర్ గా గెలుపొందడం జరిగింది. ఈ టీమ్ లో 3 విద్యార్థులు ఆర్ ఆర్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పృధ్విజ. మధుప్రసన్న. శ్రీవర్ష విద్యార్థి లో ఒకరు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి మధుప్రసన్న ఎంపికైనారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి విద్యార్థుల కి అభినందనలు తెలిపారు. రానున్న రోజులలో గొప్ప క్రీడాకారులు గా ఎదుగాలిని ఆకాక్షించారు భవిష్యత్తు లో ఉన్నతగా రానించాలి అని తెలిపారు.



### శశాంక్ హాస్పిటల్ ఫౌండేషన్

# ఆధ్వర్యంలో ఎస్ బి తండాలో వాలీబాల్ పోటీలు



**దర్పల్లి: ఫిబ్రవరి/13 (ప్రజా జ్యోతి)** దర్పల్లి మండల ఎస్ బి తండాలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలా వాలీబాల్ టోర్నమెంట్, హంసర్ నాయక్ ఆధ్వర్యంలో శశాంక్ ఫౌండేషన్ డాక్టర్ మోతిలాల్ సహకారంతో నిర్వహించారు ఈ రోజు ముగింపు ఉత్సవాలలో మోతిలాల్ డాక్టర్ పాల్గొని గెలిచిన టీమ్మ్ లకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మోతిలాల్ నాయక్ ను తండావాసులు చాలువాతో ఘనంగా సన్మానించారు ఈ ఆటల పోటీలలో 24 జట్లు పాల్గొన్నాయిఈ పోటీల్లో మైలారం, పడకల్ తండా జట్లు ఫైనల్ కు చేరాయి తుదిపోరు లో మైలారం జట్టు విజేతగా నిలిచింది విజేతలకు శశాంక్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కేతావత్ మోతిలాల్ నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ గిరిజన బిడ్డలు అభివృద్ధి చెందాలని ఇలాంటి టోర్నమెంట్లు ఇంకా నిర్వహించి మనుషుల మధ్యలో దూరాన్ని తగ్గించుకోవాలని ఆయన కోరారు మానసిక ఉల్లాసం కొరకే క్రీడలు క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది వ్యక్తి దృఢంగా తయారవుతారు ఆ వ్యక్తి దృఢంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డా” కేతావత్ మోతిలాల్, పాండు, సర్పంచ్ రమేష్ నాయక్ ,బాలు, హంసర్ నాయక్, దుబ్బాక మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, తాండ యువత తదితరులు పాల్గొన్నారు

# నర్సరీల సంరక్షణతో పర్యావరణ పరిరక్షణ





**రాజంపేట ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)** వాటర్ డే సందర్భంగా శుక్రవారం రాజంపేట నర్సరీలో చెట్లకు నీళ్లు పోయే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ డిఆర్డిఏ అధికారి వామన్ రావు నర్సరీని సందర్శించి మొక్కలకు నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలు గ్రామాల అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు ముఖ్యమైనవని అన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. నర్సరీలో పెరిగే ప్రతి మొక్క భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, కార్యదర్శి అశోక్ కుమార్, గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, వార్డ్ సభ్యులు దగ్గరి నరేష్, జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### షాప్దిపూర్

# అంగన్వాడి సెంటర్‌లో శ్రీమంతాలు

– అక్షరాభ్యాసం వేడుకలు







**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి** షాప్దిపూర్ గ్రామ అంగన్వాడి సెంటర్‌లో శ్రీమంతాలు మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామ ప్రజలు, తల్లులు, చిన్నారుల హాజరుతో ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారుల భవిష్యత్తుకు తొలి మెట్టు వేసే ఈ కార్యక్రమం అందరిలో ఆనందోత్సాహాలను నింపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ, గ్రామ సర్పంచ్ పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగం పాల్గొన్నారు. అలాగే అంగన్వాడి టీచర్లు వనమాల, భాగ్యలక్ష్మి, ఆయా సావిత్రి కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. పిల్లల తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను మరింత ఉత్సాహంగా మార్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీమంతాల కార్యక్రమంలో గర్భిణీ మహిళలకు సంప్రదాయ పద్ధతిలో ఆశీర్వచనాలు అందించగా, అక్షరాభ్యాసం కార్యక్రమంలో చిన్నారులు తొలిసారి అక్షరాలు రాయడం అందరినీ ఆకట్టుకుంది. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఈ క్షణాలను ఆనందంగా వీక్షించారు. కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు రంగుల గంగమని, అందాలపు లక్ష్మి, చింతాల నర్సింలు, కొందరపు స్వామి, తోకల బాలవ్వ, గరిగే రాజ గౌడ్, పత్సం యాదమ్మ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడి ద్వారా అందించే పోషకాహారం ఆరోగ్యవంతమైన తరం నిర్మాణానికి ఎంతో అవసరమని తెలిపారు. చిన్న వయసులోనే అక్షరాభ్యాసం ప్రారంభించడం వల్ల పిల్లల మానసిక, శారీరక అభివృద్ధి మెరుగుపడుతుందని ఆమె అన్నారు. తల్లిదండ్రులు అంగన్వాడి సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా గ్రామ పంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు. అంగన్వాడి సెంటర్ అభివృద్ధికి అవసరమైన అన్ని సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగం మాట్లాడుతూ మహిళలు, పిల్లల సంక్షేమమే గ్రామ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో అంగన్వాడి సెంటర్‌పై ప్రజల్లో అవగాహన పెంచడమే కాకుండా, మహిళలు మరియు చిన్నారుల సంక్షేమంపై నమ్మకాన్ని మరింత బలపరిచిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకు ఇది ఒక శుభారంభమని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని వారు కోరారు.

## హాట్సాఫ్ రామాయంపేట
# ప్రజలకు అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఓటు

– చైర్మన్ లావణ్య నాగరాజు సాధించిన విజయం




**రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13** గతంలో రామాయంపేట ప్రజలకు నేటి ఓటరు లో చూపిన సమయస్ఫూర్తి అభివృద్ధి కోసం మెదక్ జిల్లాలో వేస్తున్న గులాబీ గాలికి ఏ మాత్రం కూడా లొంగకుండా మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు మరియు మైనంపల్లి హనుమంతరావుల పై నమ్మకం విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో పూర్తి మెజార్టీని అందించడంలో ఎంతైనా సమయస్ఫూర్తి ఉందని పరిశీలకులు భావిస్తున్నారు చాలా ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్కు రామాయంపేటలో వ్యతిరేకంగానే ఫలితాలు వస్తాయని ప్రకటించాయి కానీ రామాయంపేట ఎక్కడ కూడా హంగ్ కానీ మెజార్టీ సీట్లను గులాబీ పార్టీకి పట్టం ఇస్తుందన్న ఎగ్జిట్ పోల్లో పచ్చి అబద్ధం అని నిరూపించాయి ఎక్కడ ప్రభుత్వం ఉంటుందో అక్కడ అధికార నాయకులతో పని చేసుకోవడానికి వ్యతిరేక పార్టీలకు ఏమాత్రం ఇవ్వకుండా ఆలోచనతో కూడిన రామాయంపేట ఓటల్ రా కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేశాయి ముఖ్యంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటి కాంగ్రెస్ చైర్ పర్సన్ లావణ్య నాగరాజు ప్రజలకు అండదండలు కలిగి ఉండడం కూడా మరో కారణం ఏది ఏమైనా పేట ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి అద్భుతమైన విజయాన్ని అందించడంతోపాటు మూడు సంవత్సరాల పాటు కాంగ్రెస్ పథకాలను మరియు మునిసిపాలిటీకి నిధులను రామయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కారణమయ్యాయి అని చెప్పవచ్చు

# విద్యార్థుల బోధనతో తరగతి గదిలో కొత్త ఉత్సాహం

– వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13** వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల పరిపాలనా బాధ్యతలను స్వయంగా స్వీకరించి నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా యస్ రేశ్వంత్, కలెక్టర్గా ఆర్ లిప్సిక, ఆర్ జె డిగా ఏ హాశ్విత, మండల విద్యాశాఖ అధికారిగా జె శ్రీలేఖ, డీఈఓగా యన్ రుచిత బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే ఉపాధ్యాయుల పాత్రలను సుస్మిత, అక్షయ, పల్లవి, సాయి ప్రదీప్, విజ్ఞసాయి స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిపాలనా నైపుణ్యాలు, బాధ్యతాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, విద్యార్థుల ప్రతిభ, సమన్వయం, ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, నరసింహారెడ్డి, చార్లెస్, జయసుధ, పద్మజ, అమూల్య, రాధిక పాల్గొని విద్యార్థులను అభినందించి కార్యక్రమానికి పూర్తి సహకారం అందించారు.

# వరిలో 'ఆయిల్ పామ్'.. సాగు వైపు రైతుల అడుగులు!

– అంతర పంటలతో అదనపు ఆదాయం: ఏఓ దీపిక



**నర్సాపూర్ ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)** సాంప్రదాయ వరి సాగుకు స్వస్తి పలికి, లాభదాయకమైన ఉద్యాన పంటల వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం వరి పంటలో, అంతర పంటగా ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. రైతు మన్నె రాజుకు చెందిన 2.20 ఎకరాల వరి క్షేత్రంలో అధికారుల పర్యవేక్షణలో ఈ ప్లాంటేషన్ నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి మండల వ్యవసాయ అధికారిణి దీపిక వివరించారు. సాధారణంగా 200 విలువ చేసే ఒక్కో మొక్కను ప్రభుత్వం కేవలం 20లకే అందిస్తోందని తెలిపారు. అలాగే నీటి యాజమాన్యం కోసం డ్రిప్ సౌకర్యంపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, జనరల్ రైతులకు 90 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులను ఆదుకునేందుకు రైతు భరోసాతో పాటు అదనపు సాయం కూడా అందుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ టెక్నికల్ పర్సన్ అజయ్, స్థానిక రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

– కళ్యాణోత్సవంలో పాల్గొన్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

– లింగోద్భవ కాలంలో మహా రుద్రాభిషేకం – బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరన్ శర్మ గురూజీ





**దౌల్తాబాద్, ఫిబ్రవరి 13, ( ప్రజా జ్యోతి):** మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధమైనట్లు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరన్ శర్మ గురుజీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దొమ్మాట గాజులపల్లి కైలాసపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను నిర్వహించామన్నారు. 15వ తేదీన ఉదయం 3:06 నిమిషాలకు బ్రాహ్మణి ముహూర్తంలో సంతత ధార అభిషేకం 24 గంటల వరకు అభిషేకం కొనసాగుతుందని తెలియజేశారు. ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు గణపతి పూజ, 11 గంటల నుండి గణపతి హోమం, లక్ష్మీ హోమం, రుద్ర సాహిత్య విజయ చామంతి హోమం పూర్ణాహుతి జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు దంపతులచే లక్ష్య వత్తులతో కైలాస జ్యోతిని వెలిగిస్తామన్నారు. అనంతరం స్వామి వారికి అభిషేకాన్ని నిర్వహిస్తామన్నారు. దొమ్మాట గాజులపల్లి గ్రామాలలో స్వామివారి శోభాయాత్రను భాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవ వేదిక వద్దకు శోభయాత్ర కొనసాగుతుందన్నారు. సాయంత్రం 8 గంటల నుండి 9 గంటల వరకు శివపార్వతుల కళ్యాణోత్సవం ప్రజలందరూ వీక్షించేలా స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరుగుతుందన్నారు. 11 :45 నిమిషాల నుండి లింగోద్భవ కాలంలో దేవదేవుడికి



అభిషేకాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజలతో సహా జిల్లా నుండి, రాష్ట్రం నుండి ప్రజలందరూ మహాశివరాత్రి ఉత్సవాలకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి సర్పంచ్ పంజా స్వామి, కొమ్మెర వెంకటరెడ్డి, కిషన్, స్వామి, అంజా గౌడ్ ,స్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట
# మున్సిపల్ కోటపై కాంగ్రెస్ విజయకేతనం

- – ఎమ్మెల్యే అభివృద్ధి ఆత్మస్థైర్యంకు ప్రజల మద్దతు
- – మైనంపల్లి తండ్రి తనయుల శ్రమకు ఫలితం
- – ఫలించిన చైర్మన్ పర్సన్ గ జవాడ రాజకీయ చతురత
- – జిల్లాలో వి స్తున్న బిఆర్ఎస్ గాలి పేటలో పనిచేయలేదు
- – మైనంపల్లి అప్పగించిన బాహుబలి మహిపాల్ రెడ్డి
- – ఆయనఅహర్నిశలు వాడవాడలో నిలిచి పోరాటం సాధించిన విజయం
- – పని చేయని హరీష్ పద్మల ప్రచారం



**రామాయంపేట ప్రజా జ్యోతి,,, ఫిబ్రవరి 13** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల వేడి రామాయంపేటలో నిప్పులు రాజేసింది ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా సాగిన ప్రచారం ఫలితాలు ఏ రూపంగా ఉంటాయని తలలు పట్టుకున్న పెద్ద నాయకులకు రామాయంపేట ప్రజలు మాత్రం ఎమ్మెల్యే రోహిత్ రావు వారి తండ్రి మైనంపల్లి హనుమంతరావు పట్ల విశ్వాసంతో కాంగ్రెస్కు అత్యధిక మెజార్టీ ఇచ్చి పట్టం కట్టిన సన్నివేశం అభివృద్ధికి బాట వేస్తామని మీ ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుంది అన్న ఎమ్మెల్యే రోహిత్ రావు విజ్ఞప్తిని రామాయంపేట మున్సిపాలిటీ ప్రజలు విలువనిచ్చి నీరాజనాలు అందించారు కానీ ఇక్కడ ఎమ్మెల్యే స్థానం కోల్పోయిన టిఆర్ఎస్ ఎక్కడ కూడా తగ్గకుండా కాంగ్రెస్కు ప్రతి చోట గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా ధన మన ప్రాణాలను తెగించి పోరాటం చేసిందని చెప్పాలి ఆలస్యంగా నైనా ప్రతి వార్డులో మేటి అభ్యర్థులను ఎంపిక చేయడంలో టిఆర్ఎస్ పార్టీ ముందున్నది కానీ కాలం కలిసి రాక టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు నమ్మకం కోల్పోయిందని చెప్పాలి గతంలో ప్రభుత్వంతో పాటు మున్సిపల్ మరియు అన్ని స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీపి చేసుకుంటూ వెళ్లిన టిఆర్ఎస్కు ఈ మున్సిపల్ ఎన్నికల్లో పరాభవం జరిగిందని చెప్పాలి అయినా కానీ ప్రతివాదులో వారు గెలిచిన తక్కువ మెజార్టీ రెండు చోట్ల కాంగ్రెస్ పార్టీ కూడా అతి తక్కువ మెజార్టీతో టిఆర్ఎస్ పై గెలవడం గమనించాలి మధ్యలో బిజెపి హల్చల్ చేస్తూ తాము సొంతంగానే రామాయంపేట మున్సిపల్ పీఠాన్ని అధిరోహిస్తామన్న ఆలోచనతో పూర్తి శక్తి సామర్థ్యాలను వినియోగించిన క్షేత్రస్థాయిలో దెబ్బతిన్నది కొన్ని చోట్ల అభ్యర్థులు చివరి వరకు పోరాటం చేసిన ఫలితం దక్కకపోవడం విచారకరం మొత్తం 12 స్థానాల్లో ఎనిమిది స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోగా టిఆర్ఎస్ మూడు స్థానాల్లో బిజెపి ఒక స్థానంలో గెలుపొందింది దీని వెనక ముఖ్యంగా మైనంపల్లి హనుమంతరావు తనదైన శైలిలో ప్రజల్లోకి టిఆర్ఎస్ పార్టీ హరీష్ రావు పై అపనమ్మకం కలిగించే ప్రసంగాలు ప్రజల్లో నమ్మబలికాయి రోహిత్ రావు కూడా మీరు ఓటేస్తేనే ప్రభుత్వం దిగివచ్చి అభివృద్ధి చేస్తుంది ఓటు వేయకపోతే అభివృద్ధి కోల్పోతారని స్పష్టంగా ప్రజల్లోకి నినాదం పంపించడం జరిగింది. రామాయంపేట పట్టణానికి గతంలో ప్రజా జ్యోతిలో ప్రసరించిన ఎనాలసిస్ వార్తలు గ జవాడ నాగరాజును ప్రస్తావించి స్థితికారకుడుగా అన్ని విధాల ఆర్థిక మరియు సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయడమే కాక ప్రజలకు అండదండంగా ఉన్నాడని తెలిపి టికెట్ వస్తుందని తెలపడం జరిగింది. అలాగే విజయం వరిస్తుందని చెప్పిన జోష్యం నిజమైంది .బెజవాడ నాగరాజు తన భుజాలపై తన 12 మంది అభ్యర్థులకు గరుత్మంతుల్లాగా ఎక్కడ వాలి వారికి సహకరించడం మరో అద్భుతం ఊరు కాని ఊరులో ఆకారంతోపాటు అద్భుతమైన మాట శైలి క్షణంలో ఎక్కడంటే ఎక్కడ వాలి ప్రచారానికి చేయూతనిచ్చిన మరో బాహుబలి మహిపాల్ రెడ్డి మైనంపల్లి హనుమంతరావు ఎన్నికల ఇన్చార్జిగా నియమించిన వెంటనే ప్రతి అభ్యర్థికి రాత్రి పగలు సేవలనుంచి వారికి సహకారంగా ఉంటూ అన్నిటిక ముందు ఉన్న మహిపాల్ రెడ్డి విజయానికి మరో కారణం రాజకీయ చతురుడు సరాఫ్ యాదగిరి ఓటర్లను సమీకరించి వారికి దిశ నిర్దేశం చేయడంలో పూర్తిస్థాయి విజయం సాధించాడు. మాజీ కౌన్సిలర్లు దేమి యాదగిరి తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా పనిచేయడం కూడా ఈ విజయానికి ప్రత్యేక కారణమైందని చెప్పవచ్చు రామాయంపేట మున్సిపల్ స్థానాన్ని పూర్తిస్థాయిలో ఎగిరిపోతామని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బలమైన అభ్యర్థులను నిలబెట్టిన హరీష్ రావు పెద్ద సమావేశం పెట్టి ఎన్నికల సమర శంఖం పూరించిన ప్రజల సేవలకు ఏమాత్రం చేరలేదని విజయం కాంగ్రెస్కు అందించారు.

# విజయ సారథ్యంలో భాగస్తుడు మహిపాల్ రెడ్డి

– మైనంపల్లి అప్పగించిన బాధ్యతను విజయవంతంగా నిర్వహించాడు

– రామాయంపేటలో కాంగ్రెస్ విజయానికి శాయశక్తుల సహకరించాడు – ఎక్కడ పొల్లు పోకుండా కర్తవ్య పాలన



**రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13,,** రామాయంపేట మున్సిపాలిటీ తోపాటు మండలం మెదక్ నియోజకవర్గం స్థానిక సంస్థల అధికారాలు అన్నిటికీ కాంగ్రెస్ గత పది సంవత్సరాలుగా దూరంగా ఉంటూ అధికార పార్టీ బి ఆర్ఎస్ ను ఎదుర్కోవడంలో కూడా గతంలో విఫలమైంది .కానీ మైనంపల్లి రాకతో కాంగ్రెస్లో గెలుపు జోష్ ఒక్కసారిగా వెల్లివిరిశాయి అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టడం జరిగింది .అంతలోనే సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలు మైనంపల్లి మరి కాంగ్రెస్ పార్టీకి పరీక్షలు గా నిలిచాయి. కానీ ఎక్కడ వెనుకంజు వేయకుండా ప్రతిభ ప్రతి చోట చాటలో మైనంపల్లి తండ్రి ధన్యులు ఎంతో శ్రమించారని చెప్పాలి .మునిసిపల్ ఎన్నికలకు ముందుగానే సీనియర్ నాయకుడు చేయించి రెబల్గా మారడానికి ప్రయత్నించి వ్యతిరేక పార్టీలో చేరడం కాంగ్రెస్ పార్టీ ప్రభావం చూపాలని బి ఆర్ఎస్ పార్టీ వేసిన ప్రణాళికలకు కాంగ్రెస్ అధినాయకుడు కూడా ఏమాత్రం తమకు మైనస్ రాదని నిరూపించాడు మున్సిపల్ అభ్యర్థులను ఆచితూచి సర్వేలు నిర్వహించి టికెట్ ఇవ్వడం జరిగింది .కానీ ఇన్చార్జిగా మనోహరాబాదుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మహిపాల్ రెడ్డిని నియమించడం అభ్యర్థుల ఎంపిక సభలో హనుమంతరావు ప్రకటించిన వెంటనే మైపాల్ రెడ్డి ఆజానుబావుడు తనకు తగ్గట్టుగానే ఆ క్షణం నుంచి అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తూ తనదైన శైలిలో తన పరివారంతో రాత్రి పగలు ప్రతి స్థానంలో కూడా సమావేశాలు నిర్వహించడంతోపాటు వారికి అండదండలుగా నిలవడం జరిగింది. దీనిని అడ్డుకోవడానికి జరిగిన చిన్న సంఘటన కొట్లాటలో కూడా అతడు సమన్వయం వహించి తన స్థానానికి వెళ్లిపోవడం రామాయంపేట ప్రజలు అతన్ని ప్రశంసించారు. సమయస్ఫూర్తి కల మహిపాల్ రెడ్డి రామాయంపేటలో కాంగ్రెస్కు ఎనిమిది స్థానాలు రావడానికి కూడా ఒక కారకూడని అతని సేవను కాంగ్రెస్ రామయంపేట మున్సిపల్ కౌన్సిలర్ లు గుర్తించాలని గుర్తించి అతనికి గౌరవించవలసిన అవసరం ఎంత అని ఉంది.

# జీవితాంతం మీ సేవలోనే

– మీ అందరికి నేనున్నా – సాయం చేయని గుడి లేదు – కాంగ్రెస్, బిజెపి జిమ్మిక్కులు నమ్మొద్దు – మాజీ మంత్రి హరీష్ రావు





**సిద్దిపేట,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):-** తనను ఇంతవాడిని చేసిన మీకు ఎంత చేసినా తక్కువేనని, శక్తి ఉన్నంత వరకు,జీవితాంతం మీ సేవలోనే ఉంటానని మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు స్పష్టం చేశారు. మీ అభిమానం, ప్రోత్సాహం మరిచిపోనని, మీ ఉత్సాహమే మరింత పని చేసేందుకు శక్తి ఇస్తుందన్నారు. శుక్రవారం నాడు పట్టణంలోని ప్రశాంత్ నగర్ కు చెందిన పలు యువజన సంఘాల ప్రతినిధులు బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి అధ్యక్షతన స్థానిక రెడ్డి సంక్షేమ సంఘంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఒక నాడు చెత్తకుండీలతో ఉన్న సిద్దిపేట ఎలా మారిందో చూస్తూనే ఉన్నారన్నారు. హరిత పట్టణంగా మారిందని, పట్టణానికి రెండు రింగ్ రోడ్లు, విద్యుత్ కోతలు లేకుండా ఉండేందుకు నలువైపులా పవర్ రింగ్ నీటి సమస్య ఉండకుండా , వాటర్ రింగ్ మెన్ ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ఉద్యమానికి పురిటీగడ్డ, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు వేదిక, 1530 రోజుల నిరాహార దీక్ష శిభిరానికి కేరాఫ్ సిద్దిపేట అన్నారు. రేపటి తరానికి ఏమి కావాలో ముందుగానే సిద్దిపేటను తయారు చేసుకున్నామని,రేపటి భవిష్యత్ యువతరానిదని మెట్రో నగరాలకు పరిమితమైన, యూ జీడీ పూర్తి చేసుకున్నామని, ఒకనాటి సందులు,విచ్చలవిడిగా ఉండే పందులు నేడు మాయమయ్యాయని, జిల్లా కళ సాకారం చేసుకున్నామని, గోదావరి నీళ్ళు తీసుకురావడంతో పంటల సాగు వంద రేట్లు పెరిగిందన్నారు.సిద్దిపేట విద్యాహబ్ గా మారిందనిపాలిటెక్నిక్ ,మెడికల్ , పారా మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆగిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేయటం నా బాధ్యత అన్నారు. ఒక వైపు దేవాలయాల ఖిల్లా, రిజర్వాయర్ల ఖిల్లాగా మార్చుకున్నామని, సిద్దిపేట అంటే గౌరవం పెరిగే విదంగా పని చేశానని, రాబోయే రోజుల్లోనూ కలిసి పని చేసుకుని అభివృద్ధి చేసుకుందామన్నారు. కాంగ్రెసోల్లు పగ బట్టి వెటర్నరీ కళాశాల ఎత్తుకుపోయారని, శిల్పారామం పనులు ఆపివేశారని, రంగనాయకసాగర్ టూరిజం అభివృద్ధి పనులు ఆగిపోయాయని మళ్ళీ వచ్చేది మనమేనని, బరాబర్ తీసుకువస్తానన్నారు.లోకల్ లీడర్లు చేసే పొరపాట్లు మనసుల్లో ఉంచుకోవద్దని,మీకు ఏ సమస్యా ఉన్నా అన్నింటికీ నేనుంటానన్నారు. నియోజకవర్గ పరిధిలో సాయం చేయని గుడి లేదని, బాలంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని, నిత్యం సిద్దిపేట అభివృద్ధి పై ఏడ్చి రాజకీయ లబ్ది కోసం వచ్చేవాడిని నమ్మొద్దని, డ్రామాలు జిమ్మిక్కులు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు వంగ తిరుమల రెడ్డి, పసకుల సతీష్, విఠోభా, రాజు, అరవింద్ రెడ్డి, యువజన అధ్యక్షుడు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వానికి పట్టం

– కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు – సిద్దిపేటలోనూ కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**సిద్దిపేట,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):-** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని మునిసిపల్ ఎన్నికల ఫలితాలు నిరూపించాయని కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్, నాయకులు సాకి ఆనంద్ లు అన్నారు. శుక్రవారం జరిగిన మునిసిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఘన విజయం సాధించటంతో పాత బస్టాండ్ వద్ద టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఫలితంగానే రాష్ట్రంలో 80 శాతానికి పైగా కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ ఎన్నికల్లో సత్తా చాటిందన్నారు. త్వరలో సిద్ధిపేటలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో ఇదే విజయం కొనసాగిస్తామని, మునిసిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సిద్ధిపేటలో అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని,ఇక బీఆర్ ఎస్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మరో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంటారని, మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పక్షనా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబుద్దీన్, గరిపల్లి రాములు, బర్మా రామచంద్రం, గ్యాదరి మధు, గయాసుద్దీన్, అర్షద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# 22వ వార్డులో కాంగ్రెస్ ఘన విజయం

- వార్డు ప్రజలకు కృతజ్ఞతలు వారి ఆశలు నెరవేరుస్తా
- లక్ష్మీకాంత్ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ పట్టణంలోని 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీకాంత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వార్డులో ఉన్న సమస్యలను సమగ్రంగా గుర్తించి 100 శాతం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి 22వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రత్యేకంగా ఆలంపల్లి ప్రాంత ప్రజలు తనకు విశేషంగా మద్దతు ఇచ్చారని, వారి ఆశలు ఎంతో ఉన్నాయని పేర్కొన్నారు. పేదవారు అధికంగా ఉన్న నేపథ్యంలో వారికి ఇండ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేస్తానన్నారు.

ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తానని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయినవారు కూడా తన కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. వార్డు ప్రజలందరికీ సమన్యాయం చేస్తూ పారదర్శక పరిపాలన అందిస్తానని లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.

# అంత్యక్రియలకు యస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**మర్పల్లి ఫిబ్రవరి 13; ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని మల్లికార్జునగిరి గ్రామంలో సర్పంచ్ పట్నం భాగ్య అశోక్ గారి చిన్న తండ్రి శుక్రవారం నాడు మరణించడంతో అట్టి విషయాన్ని తెలుసుకున్న యస్ కె అర్ ట్రస్ట్ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి మృతిని అంత్యక్రియలకు ఐదు వేల రూపాయల నగదును అందించారు తన ట్రస్ట్ ద్వారా ఇంకా ఎంతో మందికి సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.


# 22వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కడియాల వేణు ఘనవిజయం



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కడియాల వేణు ఘనవిజయం సాధించారు. ప్రత్యర్థి అభ్యర్థులపై స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించిన వేణుకు వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఓట్ల లెక్కింపులో ఆరంభం నుంచే ఆధిక్యంలో కొనసాగిన వేణు, చివరికి విశేష మెజార్టీతో గెలుపొందారు. విజయానంతరం మాట్లాడిన కడియాల వేణు, "ఈ విజయం తన ఒక్కడిది కాదని, 22వ వార్డు ప్రజలందరిది అన్నారు. తన పై నమ్మకం ఉంచిన ప్రతి ఓటరుకు, సహకరించిన మిత్రులకు నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో తాగునీరు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తాం" అని తెలిపారు. వార్డు ప్రజలకు అభినందనలు తెలుపుతూ వారి సమస్యలను పరిష్కరించి అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తానని అన్నారు. ఈ విజయంతో 22వ వార్డులో బీఆర్ఎస్ శక్తి మరింత బలపడిందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి.

# పరిగి మున్సిపాలిటీలో హంగ్..

## కీలకంగా మారినా స్వతంత్రులు!




**పరిగి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీలో హంగ్ పరిస్థితి నెలకొంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో స్థానిక రాజకీయాల్లో ఉత్కంఠత నెలకొంది. మొత్తం 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 8 స్థానాలు, కాంగ్రెస్ 8 స్థానాలు గెలుచుకున్నాయి. మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించగా బీజేపీ ఖాతా తెరవక పోవడం గమనార్హం. ఇద్దరు స్వతంత్ర సభ్యుల మద్దతు ఎటువైపు ఉంటే ఆ పార్టీకి మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రధాన పార్టీల బలాబలాలు సమానంగా ఉండటంతో స్వతంత్రుల నిర్ణయం కీలకంగా మారింది. మున్సిపాలిటీ పీఠాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు స్వతంత్రులతో సంప్రదింపులు ప్రారంభించినట్లు సమాచారం. రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశముందని స్థానికులు భావిస్తున్నారు. పరిగి మున్సిపల్ పాలన ఎవరి చేతుల్లోకి వెళ్తుందన్న దానిపై ఆసక్తికర పోరు కొనసాగుతోంది.

# కోరికలు తీర్చే జీవన్గి కొంగు బంగారం

# 40వ శ్రీ మహాదేవ లింగేశ్వర దేవస్థాన ఉత్సవాలు

- నేటి నుంచి జీవన్గి శ్రీ మహా దేవాలింగేశ్వర జాతర
- కలర్ఫుల్ రంగులతో లైటింగ్స్‌తో ముస్తాబైన దేవాలయం
- ఆకర్షణీయమైన కుస్తీ పోటీలు
- భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ వారు







**బషీరాబాద్ ఫిబ్రవరి 14ప్రజా జ్యోతి :** పరమశివుడు తన భక్తులను అనుగ్రహించడానికి ముక్తి మార్గంలో నడిపించడానికి ఇచ్చినా అవకాశమే మహాశివరాత్రి జీవన్గి కాగ్నానది ఒడ్డున వెలసిన కోరుకున్న కోరికలు తీర్చే కొంగుబంగారమైనటువంటి శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాలు, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి, నీళ్లపల్లి దక్షిణ కాశీగా పేరుగాంచిన ఏకంబి రామలింగేశ్వర దేవాలయంలో, నవాంధ్గీ సంగమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినంన సందర్భంగా ఆలయాలు రంగులతో సుందరంగా కలర్ఫుల్ లైటింగ్స్‌తో ఆకర్షణీయంగా తయారైనై వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఆలయ కమిటీ వాళ్లు అన్ని ఏర్పాట్లు చేశారు, మహాశివరాత్రి పేరు గంచిన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహోత్సవాలు శనివారం ప్రారంభం కానున్నాయి నాలుగు రోజుల పాటు మహా వేడుకలు స్థానిక ప్రజలతో పాటు పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి వేల మంది భక్తులు తరలి రావడంతో అందుకు ఆలయ కమిటీ తగిన ఏర్పాటు చేయడం జరిగింది.

**జీవన్గిలో జాతర ఉత్సవాల కార్యక్రమాలు :** 14వ తారీకున శనివారం రోజు నవగ్రహ పూజ, నవగ్రహ హోమం, మంటప దేవత పూజ, వెండి పల్లకి సేవ, 15వ తారీకున ఆదివారం రోజు ఏకాదశి రుద్రాభిషేకం, శివ పూరణ కథ కాలక్షేపం, తెల్లవారుజామున 5 గంటలకు శివ భక్తులచే శివచార్యులచే, అగ్నిగుండం మహోత్సవం, 16వ తారీకు సోమవారం రోజు మధ్యాహ్నం 3:15 నిమిషాలకు శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవం, తదుపరి స్వామివార్ల రథోత్సవం (తేరు) ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం. 17ల తారీకు మంగళ వారం రోజు కుస్తీ పట్ల –ఆట, ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలిపారు.

తాండూర్ ఆర్టీసీ డిపో నుండి జీవన్గి జాతరకు నాలుగు రోజులు జరిగే ఉత్సవాల సందర్భంగా ప్రతి గంటకు స్పెషల్ బస్సులు కలవు.

**జీవన్గి జాతర ఉత్సవాల్లో కుస్తీ పోటీలు ప్రత్యేకత :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గిలో మహాశివరాత్రి సందర్భంగా కుస్తీ పోటీలకు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతం వివిధ గ్రామాల నుండి కుస్తీ పైల్వాన్ వస్తూ ఉంటారు, ఈ కుస్తీ పోటీలకు ప్రత్యేకత ఉంది సుమారుగా 150 మందిపైగా కుస్తీ వీరులు పాల్గొంటారు. ఫైనల్ గెల్పొందిన వారికి ఆలయ కమిటీ వారు తగిన పారితోషకం బహుమతి ప్రధానం చేస్తారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం

- రెండేళ్ల పాలనలో అభివృద్దే కాంగ్రెస్ విజయానికి నాంది
- నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే
- ప్రజలు పట్టం కట్టారు ఇక అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం
- కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయంమేరకే చైర్మన్ అభ్యర్థి ఎంపిక
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి








**తాండూరు ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు కాబట్టే తిరుగులేని విజయాన్ని తాండూరు పట్టణ ప్రజలు కట్టెపెట్టారని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. శుక్రవారం రోజు తాండూర్ పట్టణంలోని సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు మా వైపు ఉన్నారనేది ఇప్పటికైనా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతిపక్ష పార్టీకి గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రభావం తాండూరులో ఏమాత్రం లేదని కేవలం కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన డాక్టర్ సంపత్ కుమార్ ద్వారానే బిఆర్ఎస్ పార్టీ కి 12 సీట్లు వచ్చాయని చెప్పారు. తాండూర్ మున్సిపల్ పీఠం మాకే దక్కుతుందని ఎప్పటి నుండో చెప్పాం అలాగే ప్రజలు తీర్పు నిచ్చా రని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల తీర్పును స్వాగతిస్తూ మున్సిపల్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన తీసుకురావ డానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.అదేవిదంగా తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్గా విజయం సాధించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు 2వ వార్డు కౌన్సిలర్‌గా ప్రత్యూష,3వ వార్డ్ కౌన్సిలర్‌గా తయ్యబా సుల్తానా, 4వ వార్డు కౌన్సిలర్‌గా మెహరున్నీసా, 10వ వార్డు కౌన్సిలర్‌గా అల్లాపూర్ శ్రీకాంత్, 11వ వార్డు కౌన్సిలర్‌గా బంటు వేణుగోపాల్, 12వ వార్డ్ కౌన్సిలర్‌గా పట్లోళ్ళ నీరజబాల్ రెడ్డి,14వ వార్డు కౌన్సిలర్‌గా మహియా అంజుమ్, 15వ వార్డ్ కౌన్సిలర్‌గా దివిటి ఎల్లప్ప, 16వ వార్డు కౌన్సిలర్‌గా నారా శ్రీలత, 17వ వార్డు కౌన్సిలర్‌గా సనా తబస్సుమ్ 19వ వార్డు కౌన్సిలర్‌గా జుంటుపల్లి వెంకటేష్, 21వ వార్డ్ కౌన్సిలర్ గా సభా ఫాతిమా,22వ వార్డు కౌన్సిలర్‌గా మన్నాపురం రామకృష్ణ, 24వ వార్డ్ కౌన్సిలర్‌గా బాలకృష్ణా రెడ్డి, 26వ వార్డు కౌన్సిలర్‌గా వైశాలి గౌడ్,27వ వార్డు కౌన్సిలర్‌గా ఉప్పరి స్వరూప, 29వ వార్డు కౌన్సిలర్‌గా అబ్దుల్ రజాక్, 30వ వార్డ్ కౌన్సిలర్‌గా మెహరాజ్ బేగం, 35వ వార్డు కౌన్సిలర్‌గా అప్ప మైనా లకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారా సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన 12వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ళ నీరజ రెడ్డి, కాంగ్రెస్ మహిళ నాయకురాలు పట్లోళ్ళ చైతన్య ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబిబ్ లాల,తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ ఏమ్మెల్సీ శంభిపూర్ రాజు నివాసంలో

# గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన 15 అభ్యర్థులతో సమావేశం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి) :** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపల్‌లో బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఏమ్మెల్సీ శంభిపూర్ రాజు ఎన్నికల్లో ఇంచార్జిగా వ్యావహరించిన ఈ మున్సిపాలిటీ లో మొత్తం 18 వార్డులు ఉండగా 14 బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా కొద్దీ నిమిషాలు క్రితం ఏమ్మెల్సీ సమక్షంలో ఇండిపెండెంట్ 18ష్ట్ర వార్డ్ అభ్యర్థి పోతారం సతీష్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మొత్తం గడ్డపోతారం బీఆర్ఎస్ సంఖ్య 15కు చేరింది. గెలిచిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన ఏమ్మెల్సీ శంభిపూర్ రాజు అయన నివాసంలో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలను బాలిరెడ్డి,మాజీ సర్పంచ్ లు పులిగిల్ల ప్రకాష్ చారీ,రవీందర్, సురేందర్ గౌడ్,నీరుడి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి శివతీర్ధ స్పెషల్ సాంగ్ విడుదల చేసిన మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**మహేశ్వరం, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి) :** మహేశ్వరం మండలం మన సాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రొడ్యూసర్స్ బై మన్ సాన్ పల్లి గ్రామ యంగ్ స్టార్స్ బై త్రినేత్ర స్టూడియస్ కంధ్యానం శ్రీకాంత్ గౌడ్ శేరిగూడ కుమార్ యాదవ్ బద్రీనాథ్ గౌడ్ అలవాలా ఇన్నోవాటివ్ యంగ్ స్టార్స్ మేడ్ మహాశివరాత్రి న్యూ సాంగ్ ఫర్ శివతీర్థ స్పెషల్ 2026 మాజీ మంత్రి తారక రామారావు (కేటీఆర్) చేతుల మీదుగా గ్రాండ్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. డైరెక్టర్ సురేష్ రాజ్ భోగంని, ప్రొడ్యూసర్. కందనం శ్రీకాంత్, షరి గుడా కుమార్ యాదవ్, బద్రీనాథ్ అల్వాల, మాజీ మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.



## 13వ వార్డులో భారీ మెజారిటీతో

# బీఆర్ఎస్ గెలుపు

ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ



**పరిగి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్‌గా విజయం సాధించిన మీర్ సమీనా తాహేర్ అలీ వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత నెల రోజులుగా తనకు అండగా నిలిచి, ధైర్యాన్ని కల్పించి, భారీ మెజారిటీతో గెలిపించిన 13వ వార్డు సోదర సోదరీమణులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. 18 వార్డులు కలిగిన పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో 2100 పైగా ఓటర్లు ఉండగా, అందులో 220కు పైగా మెజారిటీతో తనను గెలిపించినందుకు ప్రతి ఓటరికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి, అలాగే మద్దతు తెలిపిన ప్రతి కుటుంబానికి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చుతానని, ఇకపై పార్టీలకు అతీతంగా ప్రతి కాలనీలో అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తూ, నిరంతరం ప్రజల వెంటే ఉంటానని తెలిపారు.

# అంబీర్ చెరువు అభివృద్ధి కోసం సైబరాబాద్ కమిషనర్‌కు వినతిపత్రం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి) :** ప్రగతి నగర్‌లో ఉన్న అంబీర్ చెరువు సమగ్ర అభివృద్ధి కోసం లేక్ వ్యూ కాలనీ, ఆదిత్య నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నివాసులు కలిసి సైబరాబాద్ కమిషనర్ శ్రీమతి సృజన ఐఏఎస్‌కి వినతిపత్రం సమర్పించారు. స్థానికులు వివరించిన సమస్యలను కమిషనర్ శ్రద్ధగా ఆలకించి, అంబీర్ చెరువు అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, చెరువును స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబశివరావు, లేక్ వ్యూ కాలనీ ప్రతినిధులు రామచంద్రరావు, ధనలక్ష్మి, గోవిందరాజు, ఆదిత్య నగర్ ప్రతినిధి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం

- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను
- బి.ఆర్.ఎస్.ఎల్. పి.విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.ఎల్. పి.విప్. కె.పీ. వివేకానంద్ నిత్యం తన నివాసంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన వివిధ సమస్యలు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, పింఛన్లు, తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబ, సామాజిక, ధార్మిక మరియు వివిధ శుభకార్యాల ఆహ్వాన పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. వాటిని సంతోషంగా స్వీకరించిన ఎమ్మెల్యే, వీలైనంత వరకు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో కలిసి ఉంటానని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# భారత కోకిల సరోజినీ నాయుడు

విక్కుర్తి.లక్ష్మీనారాయణ,ప్రధానోపాధ్యాయుడు.

వేములవాడ, ఫిబ్రవరి, 13: ప్రజాజ్యోతి.
ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి మరియు రాజకీయ నాయకురాలు, భారత కోకిల గా ప్రసిద్ధి చెందిన సరోజిని నాయుడు 147 జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన సరోజినీ నాయుడు ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి, రాజకీయ నాయకురాలు అని, భారత కోకిలగా ప్రసిద్ధి చెందారని, 1879 ఫిబ్రవరి 13న హైదరాబాదులో బెంగాలీ కుటుంబంలో జన్మించారని, తండ్రి అఘోరనాథ్ ఛటోపాధ్యాయ శాస్త్రవేత్త, తల్లి వరద సుందరి దేవి కవయిత్రి అని, చిన్నప్పటినుండి చదువులో రాణించిన ఆమె లండన్ కింగ్స్ కాలేజీ, కేంబ్రిడ్జి లో ఉన్నత విద్య




అభ్యసించారని,కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పనిచేసిన తొలి భారతీయ మహిళ మరియు స్వతంత్ర భారతదేశపు తొలి మహిళ గవర్నర్ గా చరిత్ర సృష్టించారని, గాంధీతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని శాసనోల్లంఘన, క్విట్ ఇండియా ఉద్యమాలలో జైలుకు కూడా వెళ్లారని, ది గోల్డెన్ థ్రెషోల్డ్ ,ది బ్రోకెన్ వింగ్స్, బర్డ్ ఆఫ్ టైం వంటి ఆంగ్ల రచనలతో గొప్ప కవయిత్రిగా గుర్తింపు పొందారని, దీనితో మహాత్మా గాంధీ ఆమెను 'నైటింగేల్ ఆఫ్ ఇండియా' అని పిలిచేవారని, 1905 లో బెంగాల్ విభజన తర్వాత స్వాతంత్ర్య ఉద్యమంలోకి ప్రవేశించిన ఆమె 1925 కాన్పూర్ కాంగ్రెస్ సభకు అధ్యక్షత వహించారని, గాంధీతో కలిసి దండియాత్ర (ఉప్పు సత్యాగ్రహం) లో పాల్గొన్నారని, 1947 లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యునైటెడ్ ట్రావెల్స్ (ప్రస్తుత ఉత్తర ప్రదేశ్) తొలి గవర్నరుగా నియమితులయ్యారని, 1949 మార్చి 2న లక్నోలో మరణించారని, మహిళ సాధికారత, అభ్యుదయ భావాల కోసం కృషిచేసిన సరోజిని నాయుడు సేవలు చిరస్మరణీయమైనవని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చొప్పదండి లో కాంగ్రెస్ విజయ ఢంకా

ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వ్యూహం

చొప్పదండి మున్సిపాలిటీ ' హస్త' గతం

చొప్పదండి ,ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 14 వార్డులకు గాను 10 వార్డులలో విజయ ఢంకా మోగించింది. కాంగ్రెస్ తో హోరాహోరీ పోరాడిన బిజెపి 3 స్థానాలతో, ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన బిఆర్ఎస్ 1 స్థానంతో సరిపెట్టుకొన్నాయి. గెలుపొందిన 14 మంది కౌన్సిలర్ల వివరాలు ఇలా ఉన్నాయి. వడ్లూరి సరిత (కాంగ్రెస్), కొట్టే సునీత (కాంగ్రెస్) ,చిల్ల అర్చన( బిజెపి), కనుమల రాజశేఖర్ (కాంగ్రెస్), వడ్లూరు అనూష (కాంగ్రెస్), ఒలుగొత్తుల సురేష్(కాంగ్రెస్), కొత్త సుమలత( బిఆర్ఎస్), రాజన్నల రాజు (బిజెపి), గుర్రం రాజేందర్ రెడ్డి( కాంగ్రెస్), పిట్టల వెంకటేష్ (కాంగ్రెస్) ,ముద్దం రాజేశ్వరి (కాంగ్రెస్) ,జిట్టా మంగ( బిజెపి), పెరుమాండ్ల మానస (కాంగ్రెస్). జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా మున్సిపాలిటీ ఎన్నిక ఎమ్మెల్యేకు ప్రతిష్టాత్మకంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థులను వెన్నంటి ఉంటూ ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేశారు. అసంతృప్తులను బుజ్జగిస్తూ, ప్రచారంలో ఆయా వార్డు ప్రజలకు తమ ప్రభుత్వమే కనుక సమస్యలు పరిష్కరిస్తారన్న విశ్వాసం కల్పించారు. నియోజకవర్గంలోనే ఏకైక మున్సిపాలిటీ అయిన చొప్పదండిని కాంగ్రెస్ కైవసం చేసుకోవడంలో సక్సెస్ అయ్యారు. కాగా కొత్త మున్సిపల్ పాలకవర్గం ఈ నెల 16న కొలువుదీరనుంది. మున్సిపల్ చైర్ పర్సన్ గా 1 వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి సరిత, 5 వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష పేర్లు వినిపిస్తుండగా, వైస్ చైర్ పర్సన్ గా గుర్రం సుజిత్ రెడ్డి (10 వ వార్డు కౌన్సిలర్) ,పెరుమాండ్ల మానస (14వార్డు కౌన్సిలర్) పేర్లు చర్చించుకుంటున్నారు.

# అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ పై పట్టు సాధించాలి

డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి

చొప్పదండి, ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి జెడ్పిహెచ్ఎస్ (బాలురు)లో శుక్రవారం జాతీయ ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆంగ్ల భాష అంతర్జాతీయ భాషగా పరిగణించబడుతున్నందున విద్యార్థులందరూ ఆంగ్ల భాష పై పట్టు సాధించాలని తద్వారా ప్రపంచంతో కమ్యూనికేట్ చేయవచ్చన్నారు.భాషను భయంగా కాకుండా భవిష్యత్తుగా చూడాలనీ, విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకొని ప్రపంచ వేదికలపై మెరవాలన్నారు. విద్య ,ఉపాధి, శాస్త్ర, సాంకేతిక, అంతర్జాతీయ సంబంధాలలో ఆంగ్ల భాష సేతువుగా నిలుస్తుందనీ,ఉన్నత విద్య ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ,మెడిసిన్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో ఎక్కువ పాఠ్యాంశాలు ఇంగ్లీషులోనే లభిస్తాయని చెప్పారు. యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్ఫర్డ్, హార్వార్డ్




యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలలో బోధన ప్రధానంగా ఇంగ్లీషులోనే జరుగుతుందన్నారు.ఈ రోజుల్లో మంచి ఉద్యోగం పొందాలంటే ముఖ్యంగా ఐటీ,కార్పొరేట్, బ్యాంకింగ్,ఎయిర్లైన్స్ వంటి రంగాల్లో ఇంగ్లీష్ మాట్లాడే సామర్థ్యం ఒక అదనపు అర్హతగాఉపయోగపడుతుందన్నారు.ఇంగ్లీషు భాష మన మాతృభాషకు ప్రత్యామ్నాయం కాదని, అది మనకు అదనపు శక్తనీ,మాతృభాష మనకు మూలం అయితే,ఇంగ్లీషు మనకు ప్రపంచానికి వెళ్లే మార్గమన్నారు. కాబట్టి విద్యార్థులు ఇంగ్లీషును భయపడకుండా,ప్రేమతో నేర్చుకుంటే భవిష్యత్తు అవకాశాలు మరింత విస్తరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సుధారాణి, శారద ఆంగ్ల భాషలో పలు నాటికలను విద్యార్థులచే ప్రదర్శింపజేశారు.

# కమలం వికాసం

30 స్థానాల్లో బిజెపి గెలుపు

ఫలించిన బండి సంజయ్ వ్యూహం

కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీ సరికొత్త రికార్డు

కరీంనగర్ బ్యూరో,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కమలం వికసించింది. అంచనాలకు మించిన ఫలితాలను



సాధిస్తూ కార్పొరేషన్‌పై తన ఆధిపత్యాన్ని చాటుకుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.
మొత్తం 66 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 30 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. గత ఎన్నికల్లో కేవలం 13 స్థానాలకు పరిమితమైన కమలం ఈసారి రెట్టింపు కంటే ఎక్కువ స్థానాలు సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కరీంనగర్ లో బండి సంజయ్ ఒంటరిగా అన్ని డివిజన్ ల లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు నిర్వహిస్తూ అధికార పార్టీ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ల పై తన పదునైన విమర్శనస్త్రాలను సంధించారు.
ఎన్నికల ప్రకటనకు ముందే బండి సంజయ్ సమీక్షా సమావేశాలు నిర్వహించారు. మండల, డివిజన్ స్థాయి నాయకులతో సమన్వయం పెంచుతూ బూత్ స్థాయి వ్యవస్థను బలోపేతం చేశారు. అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ చూపించి గెలుపు అవకాశాలను పరిగణనలోకి తీసుకున్నారు.
ప్రచారం సమయంలో వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను అనుసరించి వ్యూహాలను సవరించడం, స్థానిక సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకోవడం బీజేపీకి లాభించింది.మైనార్టీ ప్రభావం ఉన్న బల్దియాలో కమలం వికాసంమైనార్టీల ప్రభావం గణనీయంగా ఉన్న కరీంనగర్ బల్దియాలో బీజేపీ గెలవడం అసాధ్యమన్న అభిప్రాయాలను ఈ ఫలితాలు చెదరగొట్టాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించిన బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో దూకుడు ప్రదర్శించారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో సాధించిన విజయాన్ని కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కొనసాగిస్తూ బండి సంజయ్ తన ప్రభావాన్ని మరోసారి చాటుకున్నారు. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపుతూ "ఒంటి



చేత్తో గెలిపించారు" అన్న భావనను బలపరిచారు.కేంద్ర నాయకత్వంతో అనుసంధానం, అభివృద్ధి హామీలు, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు——
అన్ని కలిసి బీజేపీకి అనుకూల వాతావరణం సృష్టించాయి.కరీంనగర్ రాజకీయాల్లో ఈ ఫలితాలు కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. కరీంనగర్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైందనే చెప్పాలి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెట్టు లేనిదే బతుకు లేదు-మానవ జాతికి మేతుకె లేదు

-పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి -కళాశాల ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి

గంభీరావుపేట ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ



డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం "తల్లి చెట్టు " పూజా కార్యక్రమాన్ని ఎకోక్లబ్, వృక్ష శాస్త్రం విభాగ అధ్యాపకులు సుచరణ్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి గారి అధ్యక్షతన "తల్లిచెట్ట పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగా మన ప్రాంతంలోని పెద్ద వృక్షాలను సంరక్షించడం ద్వారా ఎన్నో జీవరాసులకు ఆవాసం గాను, మృత్తిక సంరక్షణలోనూ, సకాలంలో వర్షాలు పడుటలోను తల్లి చెట్లు ఎంతగానో సహాయపడతాయని తెలియజేశారు. తదనంతరం అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థుల చేత పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్.డాక్టర్. ఎం. ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పి ఓ. పాక ధర్మపురి,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్. డాక్టర్. ఎన్ ఆదివిష్ణు, డాక్టర్. కే.వి. బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్,మహేష్ జగన్నాథం,భార్గవి, దీపిక,రమ్య రవీందర్,శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# సుల్తానాబాద్ మున్సిపల్ లో కాంగ్రెస్ ఘన విజయం

15 వార్డుల్లో 12 కైవసం – ప్రత్యర్థులకు పరిమిత విజయాలు

సుల్తానాబాద్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసి స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. మొత్తం 15 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 12 వార్డుల్లో గెలుపొందగా, మిగిలిన మూడు






వార్డుల్లో ఒక్కొక్కటి చొప్పున బీఆర్ఎస్, బీజేపీ మరియు ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఫలితాలతో మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు కాంగ్రెస్‌కు దాదాపు ఖాయమైంది.
వార్డువారీగా విజేతలు
కాంగ్రెస్ తరపున 1 వార్డ్ ఈర్ల స్వరూప, 2 వార్డ్ గాజుల రాజమల్లు, 4వార్డ్ బిరుదు కృష్ణ, 5. వార్డ్ గరిగే శోభారాణి, 6. వార్డ్ బాకం సాయి కిరణ్, 7 వార్డు వర ప్రదీప్, 8. వార్డ్ చింతల రాజు,9. వార్డ్ టీకే ప్రభాకర్,10 వార్డ్ అంతటి పుష్పలత, 13. వార్డ్ సిద్ధ తిరుపతి, 14. వార్డ్ వేగోళం పద్మ, 15. వార్డ్ గాదాసు మంజుల విజయం సాధించారు.
ఇతర పార్టీల నుంచి 3 వార్డ్ కందునూరి సమత (బీజేపీ), 11.వార్డ్ కల్వల శంకరమ్మ (బీఆర్ఎస్), 12వార్డ్ అమీరిశెట్టి శ్రావణి (ఫార్వర్డ్ బ్లాక్) తమ తమ వార్డుల్లో గెలుపొందారు. ప్రజాభిమానమే విజయానికి కారణం స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి అంశాలపై ప్రజల్లో పెరిగిన నమ్మకమే ఈ విజయానికి కారణమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో వేగవంతమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రత్యర్థి పార్టీలకు పరిమిత ఫలితాలు గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ప్రత్యర్థి పార్టీల ప్రభావం గణనీయంగా తగ్గినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా. సుల్తానాబాద్ మున్సిపల్ లో బోనీ కొట్టిన బిజెపి బీఆర్ఎస్ ఒక్కో వార్డుకే పరిమితమవ్వడం పట్టణ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలకు సంకేతంగా పేర్కొంటున్నారు. ఫార్వర్డ్ బ్లాక్ కూడా ఒక్క వార్డులో విజయంతో తన ఉనికిని చాటుకుంది. పాలకవర్గం ఏర్పాటు దిశగా అడుగులుకాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ లభించడంతో చైర్‌పర్సన్ ఎంపిక ప్రక్రియ సులభంగా పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే పాలకవర్గం ఏర్పాటు చేసి పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ కు తైక్వాండో బాలికల ఎంపిక

కొనరావుపేట: ఫిబ్రవరి.13(ప్రజా జ్యోతి)
రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు తైక్వాండో బాలికలు ఎంపికైనట్లు కోచ్ మంగళగిరి శ్రీనివాస్,తెలిపారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో సీఎం కప్ పోటీలలో కొనరావుపేట మండలం కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పుట్ట శరణ్య,మోతె వైష్ణవి లు పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో తైక్వాండో కోయర్గి లో పాల్గొని బంగారు పతకాలు సాధించారు. ఈనెల 18,19 న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని కోచ్ శ్రీనివాస్ తెలిపారు. బంగారు పతకాలు సాధించిన బాలికలను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి రాందాస్, హెచ్ఎం వినోద్ కుమార్, సర్పంచ్ స్వామి దాస్ లు అభినందించారు.




# గోడిసెలపేటలో ఉచిత వైద్య శిబిరానికి బారీ స్పందన,

గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్,

ఎండపల్లి, ఫిబ్రవరి 13,(ప్రజా జ్యోతి,)
మండలంలోని గోడిసెలపేట గ్రామ పంచాయతీ ఆవరణలో పద్మపాణి సొసైటీ,కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం




నిర్వహించారు,ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుండి భారీగా స్పందన లభించింది,గ్రామంలోని 100 మందికి పైగా ప్రజలకు రక్త పరీక్షలు చేసి మందులు ఇప్పించారు.ఈ కార్మక్రమంలో అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లవకుమార్,ఎంఎల్ హెచ్ పి గణేష్,సూపర్వైజర్ మనోరమ, ఏఎన్ఎం వినోదాదేవి, పంచాయతీ కార్యదర్శి ఎండీ హాఫీజ్,ఉపాధి హామీ సహాయకులు గజ్జెల రాజేష్, ఆశా వర్కర్లు సరళ మమత, పద్మ పాణి సూపర్వైజర్ నక్క సుదర్శన్,లింక్ వర్కర్ జి పద్మ,పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విజేతలు వీరే

- రాయికల్ లో బీజేపీకి 5 స్థానాలు

రాయికల్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)
జిల్లాలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ లో ఐదుగురు అభ్యర్థులు బీజేపీ పార్టీ తరఫున గెలుపొంది చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్ల వివరాలు ఇలా ఉన్నాయి. రాయికల్ మున్సిపల్ లో...



రాయికల్ మున్సిపల్ లో 1వ వార్డు నుంచి తోపారపు ప్రశాంతి (బీజేపీ), 2వ వార్డులో కట్కం రవీందర్ (బీఆర్ఎస్), 3వ వార్డులో భూక్య రమేష్ నాయక్ (కాంగ్రెస్), 4వ వార్డులో తురగ సౌజన్య (బీఆర్ఎస్), 5వ వార్డులో కునారాపు మానస (బీజేపీ), 6వ వార్డులో వేముల మౌనిక (బీజేపీ), 7వ వార్డులో ఎలిగేటి లతిక (బీఆర్ఎస్), 8వ వార్డులో పల్లికొండ గంగాధర్ (కాంగ్రెస్), 9వ వార్డులో బత్తిని మహేశ్వరీ (స్వతంత్ర), 10వ వార్డు మచ్చ గంగాలక్ష్మీ (కాంగ్రెస్), 11వ వార్డు పుర్రె శ్రీధర్ (బీజేపీ), 12వ వార్డులో కల్లెడ చిన్న ధర్మపురి (బీజేపీ) గెలుపొందారు.

# పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఘనవిజయం



కోరుట్ల ప్రజా జ్యోతి ఫిబ్రవరి 13: కోరుట్ల పట్టణంలోని మున్సిపాలిటీ ఎలక్షన్లో 23 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు చేసిన అభివృద్ధి వారి విజయానికి కారణమని అన్నారు. ఈ ఈ సందర్భంగా 23వ వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, 23 వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎండపల్లి,ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి, విద్యుత్ ఉప కేంద్రాలలో మరమ్మతుల దృష్ట్యా రెండవ శనివారం రోజున గుల్లకోట పాత గూడూరు విద్యుత్ ఉప కేంద్రాలలో విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, అలాగే ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందని, మండలంలోని గుల్లకోట చర్లపల్లి కొండాపూర్ , పాతగూడూరు,సూరారం, రాజారాంపల్లి గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ రాజారాంపల్లి సెక్షన్ ఏఈ సమ్మయ్య ఒక ప్రకటనలో కోరారు




# ప్రశాంతంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ

చొప్పదండి, ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై ప్రశాంతంగా ముగిసింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ, మున్సిపల్ కమిషనర్ టీ. మనోహర్, తహసిల్దార్ నవీన్ ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి ,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించి పర్యవేక్షించారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు జితేందర్ రెడ్డి, వ్యయ పరిశీలకులు మనోహర్, నోడల్ అధికారి జగదీశ్వర్, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఏఈ నరేష్, టి పి ఓ తిరుపతమ్మ, సీనియర్ అకౌంటెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధిలో ప్రతీఒక్కరూ పాలు పంచుకోవాలి

– హైద్రాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ రామదాసు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి:** గ్రామాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ పాలుపంచుకోవాలని హైద్రాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ తేజావత్ రామదాసు సూచించారు. మండలం లోని మంగాపురంతండా పంచాయతీ సర్పంచ్ ధీరావత్ అశోక రాణి పాలకవర్గం ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మంగాపురంతండా వాసి గా అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు. పుట్టిన గ్రామం ను అభివృద్ధి చేసుకోవటం కోసం ఎక్కడ ఉన్న వారంతా ఒకే తాటి పైకి రావాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన అవకాశం ను వినియోగించి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి 'చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య సొసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, మాజీ ఎంపీటీసీ తేజావత్ అరుణ, కోటేశ్వరరావు, రమణ, మోహాన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులు లక్ష్యంను చేరుకునేందుకు ఏకాగ్రత అవసరం ఏయంవో ప్రభాకర్ రెడ్డి





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** విద్యార్ధులు ఎంచుకున్న లక్ష్యం ను చేరుకునేందుకు ఏకాగ్రత చాలా అవసరమని విద్యాశాఖ ఏయంవో ప్రభాకర్రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పీఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యాశాఖ సహాకారంతో పదో తరగతి విద్యార్ధులకు శుక్రవారం మోటివేషన్ మరియు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... గ్రామీణ విద్యార్ధుల కోసం పీఎంఆర్ ట్రస్టు చేస్తున్న విద్యా సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. విద్యార్ధులు వాటిని వినియోగించుకుని ఉన్నత స్ధానాలు సాధించాలని సూచించారు. , క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. పోటీ ప్రపంచంలో ముందుంజ లో నిలిపేందుకు ప్రేరణాత్మక సందేశం 'అన్నారు. విద్యారంగం అభివృద్ధి కి ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయం అన్నారు. దాదాపు 400 మంది విద్యార్ధులు పాల్గొన్నారు. ఆర్ధికంగా వెనకబడిన విద్యార్ధులు ఉన్నత చదువులు కొనసాగించేందుకు ట్రస్టు పూర్తి స్థాయి లో సహకరిస్తుందని అధ్యక్షుడు రవి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ట్రస్టు నిర్వహాకులు ప్రగతి, ప్రసాద్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ: పోలీస్ కమిషనర్

– బందోబస్తు విధులను విజయవంతం చేసిన పోలీసులను అభినంధించిన సీపీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా ముగిసిందని పోలీసు కమిషనర్ సునీల్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం నుంచే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి,అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిధించామని తెలిపారు. సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు,ర్యాలీలు,బాణాసంచా కాల్చడం,డీజే వినియోగం, బైక్ ర్యాలీలు,ఇతర ర్యాలీలతో పాటు, గుంపులుగా తిరగడం నిషేధించామన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి అంశంలోనూ అప్రమత్తంగా ఉండి, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో అత్యంత అంకితభావం, వృత్తి నైపుణ్యంతో తమ బందోబస్తు విధులను నిర్వర్తించిన అన్ని యూనిట్ ఆఫీసర్లను, పోలీస్, హోంగార్డ్ సిబ్బందిని ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించారు.

## తెలుగు ఫోరంలో జిల్లా ప్రధమ స్ధానం సాధించిన మహేష్




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :** తెలుగు ఫోరం ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఖమ్మం లో నిర్వహించిన ప్రతిభాపాటవ పరీక్షలో నేలకొండపల్లి విద్యార్ధి జిల్లా ప్రధమ స్థానం సాధించారు. శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి తెలుగు టాలెంట టెస్ట్ లో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన పదో తరగతి విద్యార్ధి మహేష్ ప్రతిభ కనపరిచారు. మొదటి బహుమతి తో పాటు, రూ.5 వేల నగదు ను అందుకున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపగాని రమేష్, తెలుగు టీచర్ ఆర్. మునీశ్రీ తదితరులు విద్యార్ధిని అభినందించారు. ఘనంగా సన్మానించారు.

## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటుచేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్‌లో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ









**సత్తుపల్లి ఫిబ్రవరి13(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణ శుక్రవారం సత్తుపల్లి అటవీ రేంజ్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. భద్రాద్రి సర్కిల్ సీసీఎఫ్ డా. భీమా నాయక్ ఐఎఫ్ఎస్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్, మరియు సత్తుపల్లి ఎఫ్‌డీఓ మంజుల మేడం గారితో కలిసి అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.మౌలిక సదుపాయాల కల్పన వీఐపీ రూమ్,సత్తుపల్లి టింబర్ డిపోలో అధికారిక సమావేశాల నిర్వహణ కోసం నూతనంగా నిర్మించిన వీఐపీ గదిని పీసీసీఎఫ్ ప్రారంభించారు. వాచ్ టవర్ అడవుల రక్షణ, అగ్నిప్రమాదాల నివారణే ధ్యేయంగా చంద్రయ్యపాలెం బీట్ పరిధిలో ఏర్పాటు చేసిన వాచ్ టవర్‌ను ప్రారంభించి, అక్కడి నుంచి అటవీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు.సామాజిక బాధ్యత ,విద్యాభివృద్ధి చంద్రయ్యపాలెం మండల ఉన్నత ప్రాథమిక పాఠశాలను సందర్శించి, అటవీ శాఖ నిధులతో పాఠశాలకు వేయించిన సుందరమైన రంగులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన డాక్టర్ సువర్ణ మ, డా. భీమా నాయక్ , వారికి ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. అడవుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం గిరిజన సంక్షేమం ఆరోగ్యం, ఉపాధి, కంటైనర్ ఆసుపత్రి చంద్రయ్యపాలెం వన సంరక్షణ సమితి వి ఎస్ ఎస్ కోసం సభ్యుల ఆరోగ్య అవసరాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఉపాధి వనరులు సభ్యుల ఆర్థిక పరిపుష్టి కోసం అటవీ శాఖ అందించిన వాహనాలను పరిశీలించారు. అదనపు ఆదాయం కోసం అందజేసిన లీఫ్ ప్లేట్స్ (విస్తరాకుల) మిషన్లు, కాటన్ విక్స్ (వత్తుల) తయారీ యూనిట్లు, మరియు తేనెటీగ పెట్టెల పనితీరుపై సభ్యులతో చర్చించి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అడవుల పరిరక్షణలో స్థానిక వన సంరక్షణ సమితి సభ్యుల పాత్ర వెలకట్టలేనిది. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే అడవుల రక్షణతో పాటు పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది.డాక్టర్ సువర్ణ అన్నారు. భద్రాద్రి సర్కిల్ పరిధిలో అటవీ రక్షణతో పాటు స్థానికులకు ఉపాధి కల్పించడం మా ప్రధాన లక్ష్యం. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలకు అటవీ శాఖ నిరంతరం కృషి చేస్తోంది.డా. భీమా నాయక్, సీసీఎఫ్, భద్రాద్రి సర్కిల్.కొత్త ఇళ్ల నిర్మాణం, పాత ఇళ్ల మరమ్మతులు, మరియు అటవీ ప్రాంత పిల్లల ఉన్నత చదువులకు సహాయం అందించడం ద్వారా అటవీ శాఖ ప్రజలకు మరింత చేరువవుతోంది. సిద్ధార్ధ విక్రమ్ సింగ్, డీఎఫ్ఓ, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రేంజర్ మరియు అటవీ శాఖ సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులు మరియు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# పుర పోరులో హస్తం జోరు

– 22 వార్డులకు గాను 17 వార్డులు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

– బీఆర్ఎస్ 2, స్వతంత్రులు 2, కాంగ్రెస్ బీజెపి 1





**అశ్వారావుపేట, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి :** అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో అధికార కాంగ్రెస్ జైత్రయాత్ర కొనసాగించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గట్టిగానే పోటీ ఇస్తాయని ఆశించిన అనుకున్నంత పోటీ ఇవ్వలేక చతిగలబడ్డాయి . అశ్వా రావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని చాటుకుంటూ మున్సిపాలిటీని సొంతం చేసుకుంది. మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ ఏకంగా 17 స్థానాలను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. ఇక బీఆర్ఎస్ 2 వార్డులకు పరిమితం కాగా, స్వతంత్రులు 2, బీజేపీ 1 వార్డులలో విజయం సాధించింది.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలపడింది

మొదటిపేజీ తరువాయి..

వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు



కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

## మున్సిపోల్స్‌లో భారీ విజయం

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి



తెలియజేశారు సీఎం రేవంత్. ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

# 31 స్థానాల్లో విజయ బావుటా

### సిఎంకి మాటిచ్చాడు.. మున్సిపల్ పీఠం సాధించాడు..!
### అన్నీ తానై... అభ్యర్థులకు అండగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 12,( ప్రజాజ్యోతి ): రాష్ట్రంలోనే ప్రత్యేకత కలిగిన మిర్యాలగూడ మున్సిపాలిటీ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తానంటూ ముఖ్యమంత్రికి



మాటిచ్చాడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)... ఇచ్చిన మాటనిలబెట్టుకు నేందుకు అన్నీ తానై.. ప్రత్యర్థి పార్టీలు... సొంత పార్టీలోని వ్యతిరేక వర్గాల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ... పార్టీ కోసం కష్టపడిన కార్యకర్త విజయం సాధించాలని దృఢ సంకల్పంతో తాను, తనతో పాటు తన కుటుంబ సభ్యులను అభ్యర్థులకు తోడుగా ప్రచారాలకు పంపి భరోసా కల్పిస్తూ... ప్రతిక్షణం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం అవిశ్రాంతంగా కృషిచేసి మిర్యాలగూడ పుర పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కష్టపడి సఫలీకృతుడయ్యాడు ఎమ్మెల్యే బిఎల్ఆర్. సామాజిక సేవకుడిగా ఉంటూ మిర్యాలగూడ నియోజకవర్గంలోగతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలుపొందాడు బి ఎల్ ఆర్. ఈసారి ఎలాగైనా మిర్యాలగూడ



మున్సిపాలిటీ పీఠాన్ని దక్కించుకునేందుకు ముందు నుంచే కష్టపడుతూ వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని మిర్యాలగూడ నుండి శ్రీకారం చుట్టేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించడంలో సఫలీకృతమైన బి ఎల్ అర్ బహిరంగ సభ సాక్షిగా మిర్యాలగూడ లో కాంగ్రెస్ విజయాన్ని సాధించి అందిస్తానని సి ఎం రేవంత్ రెడ్డి కి మాటిచ్చారు. ఇచ్చిన మాటనిలబెట్టుకునేందుకు ప్రత్యర్థి పార్టీలతో పాటు, సొంత పార్టీ కి చెందిన కొందరి ఎత్తులకు సకాలంలో పైఎత్తులు వేస్తూ,తనకురాజకీయాలు తెలియవంటూనే పకడ్బందీ వ్యూహాలతో వారికి చెక్ పెట్టడం లో విజయం సాధించాడు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునుభుజస్కందాలపై వేసుకొని తనతో పాటు,తన కుటుంబ సభ్యులను అభ్యర్థులకు అండగా ప్రచారంలోకి దింపారు. ఎట్టకేలకు 48 వార్డులకు గాను 31 స్థానాలలో కాంగ్రెస్ విజయభావుటా ఎగరవేసి,మున్సిపాలిటీని హస్తగతం చేసుకుని సీఎం కి ఇచ్చిన మాట నిలుపుకు న్నాడు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ . ఇంత చేసినా ఇది తన ఒక్కడి కష్టం కాదు సమిష్టి కృషి అని చెప్పుకోవడం ఆయన విజ్ఞత అని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు, ఎమ్మెల్యేను అభినందిస్తున్నారు.

# పరకాలలో కాకరేపిన కాంగ్రెస్..

### 13 కాంగ్రెస్, 6 బిఆర్ఎస్, 3 బీజేపీ
### మున్సిపల్ చైర్మన్ గా పావుశెట్టి సునీల్ ఎన్నిక లాంచనమే

పరకాల ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి): పరకాల పురపాలక సంఘం చైర్మన్గా






కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడవ వార్డు కౌన్సిలర్ పావుశెట్టి సునీల్ కుమార్ ఎన్నిక లాంచనమైంది. శుక్రవారం జరిగిన కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపులో 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీకి 13, టిఆర్ఎస్ పార్టీకి 6, బిజెపి పార్టీ 3, వార్డులను కైవసం చేసుకున్నారు. వార్డు ల వారీగా వివరాలు.. 1వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట స్వామి దుబాసి ,15 వ వార్డు గెలుపొందిన బిజెపి అభ్యర్థి విజయ్ కుమార్, 12వ వార్డు గెలుపొందిన బిజెపి అభ్యర్థి ఆకుల లావణ్య, 4వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి ఏకు దివ్య, 6వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి రాణి తుమ్మల, 9వ వార్డు గెలుపొందిన బిజెపి అభ్యర్థి బెజ్జంకి పూర్ణాచారి, 17 వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి సుభద్ర, 10వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి లావణ్య పసుల, 16వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి బండి శ్రీదర్, 19వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ కొయ్యడ, 7వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ కుమార్ పావుశెట్టి, 5వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి గొడుగు రజిత, రెండో రౌండ్ లో 2వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి శ్యామల, 13వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి మాధవి లత, మూడవ రౌండ్ లో మూడో వాడు కాంగ్రెస్ అభ్యర్థి పోరండ్ల మౌనిక, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అల్లే దశరథం, 14వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పడిదల దీప్తి, 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నల్లెల కుమార్, 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుడెల్లి సాధన్ కుమార్, 20వ కాంగ్రెస్ వార్డు అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్, 18 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి రేగూరి కరుణ, 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూదమల్ల రమేష్ గెలుపొందారు.

**ఒక్క ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం..:**

మున్సిపాలిటీ ఎన్నికల్లో 17వ వార్డు నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శనగరపు రజిని నవీన్ లపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొచ్చు సుభద్ర సల్మాన్ కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో ఒక్క ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించింది.

**బిజెపి అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుపు..:**

మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన 9వ వార్డులో బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి అభ్యర్థుల ఎన్నికల ఓట్ల లెక్కింపులో బిజెపి అభ్యర్థి పూర్ణాచారి 361 అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచి 22 వార్డులలో చరిత్ర సృష్టించారు.

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

మొదటిపేజీ తరువాయి..

ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు



బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷-లలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

మొదటిపేజీ తరువాయి..

. ప్రజలు అన్ని అంశాలు గమనించారు కాబట్టే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయం అందించారని చెప్పుకొచ్చారు. గెలుపుతో తమపై మరింత బాధ్యత



పెరిగిందని అన్నారు. 16 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను కాంగ్రెస్ గెలిచిందని.. స్వతంత్ర అభ్యర్థులు సైతం కాంగ్రెస్ వైపే వస్తున్నారని చెప్పారు. హస్తం పార్టీకే వారంతా మద్దుతు ఇస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణ సమాచారం ప్రకారం 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నట్లు జోస్యం చెప్పారు. రెండు, మూడు దశాబ్దాల్లో భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారని చెప్పుకొచ్చారు. 5 కార్పొరేషన్లలోనూ గెలిచామని.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మీడియాలో కనపడేందుకు మాత్రమే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. తమ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమష్టి విజయమన్నారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పుకొచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే తీర్పును ఇవ్వబోతున్నారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందని తెలిపారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలో 19 స్థానాలకు 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967